రిపోర్టర్లు కావలెను

కందనవోలు జాతీయ తెలుగు దినపత్రిక

సంచలన వార్తా కథనాలతో ముందుకు దూసుకుపోతున్న కందనవోలు జాతీయ తెలుగు దినపత్రిక నందు ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ రాష్ట్రాలలో బ్యూరో ఇన్‌చార్జిలు, జిల్లా స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకవర్గ, మండల కేంద్రాలలో వార్తలను సేకరించుటకు మరియు ప్రకటనలను సేకరించుటకు రిపోర్టర్లు కావలెను. ఆసక్తి గల వారు క్రింది నెంబర్‌ను సంప్రదించగలరు.

Cell: 9866584957



వాయిస్ కందనవోలు

VOICE KANDANAVOLU NATIONAL TELUGU DAILY

జాతీయ తెలుగు దినపత్రిక





ANDHRARRADESH : KURNOOL NANDYALA ,ANANTHAPURAM,SATHYASAI,YSR KADAPA,ANNAMAYYA CHITTOOR,"TI.RUPATHI "GUNTUR "PALANADU "AMARAVATHI"KRISHNA "NTR DISTRICT Eluru,"VISHAKAPATNAM "ASR MANYAM DISTRICT "ANAKAPALLI DISTRICT TELANGANA : MAHABOOB NAGAR, JOGULAMBA GADWALL DISTRICT,HYDERABAD RANGA REDDY DISTRICT

ప్రచురణ : కర్నూలు, శనివారం 13-06-2026 సంపుటి : 07 సంచిక : 346 పేజీలు : 8 వెల : రూ 4-00




# రాజ్యసభకు ఖర్గే సహా 24 మంది ఎంపీలు ఏకగ్రీవంగా ఎన్నిక

న్యూఢిల్లీ: రాజ్యసభకు ఈనెల 18న ఎన్నికలు జరగాల్సి ఉండగా దీనికి ముందే పోటీ లేకుండా 24 మంది పెద్దల సభకు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే, బీజేపీ జాతీయ కార్యదర్శి తరుణ్ చుగ్ తదితరులు ఏకగ్రీవంగా ఎన్నికైన వారిలో ఉన్నారు. మొత్తం 27 రాజ్యసభ స్థానాలకు ఎన్నికలు జరగాల్సి ఉండగా వీటిలో 24 స్థానాలకు ఫలితాలు ప్రకటించారు. గెలుపొందిన అభ్యర్థులకు విన్నింగ్ సర్టిఫికేట్లను రిటర్నింగ్ అధికారులు అందజేశారు.రాజ్యసభలో ఎన్డీయే సంఖ్యాబలం 16 కాగా, తాజాగా మరో ముగ్గురు గెలవడంతో ఆ బలం 19కి చేరింది. కాంగ్రెస్ 5 సీట్లు గెలుచుకోగా, నాలుగు సీట్లు ఇంతకు ముందే ఆ పార్టీకి ఉన్నాయి. దీంతో రాజ్యసభలో కాంగ్రెస్‌కు ఒక సీటు మాత్రమే పెరిగింది. ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి వైఎస్ఆర్ కాంగ్రెస్ ఈ ఎన్నికల్లో 3 సీట్లు కోల్పోయింది. ఒడిశా మాజీ ముఖ్యమంత్రి నవీన్ పట్నాయక్ సారథ్యంలోని బిజూ జనతాదళ్ సైతం తన సీట్లు బీజేపీకి కోల్పోయింది. బీజేపీ అభ్యర్థి దేబాశిష్ సమంతరాయ్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. సమంతరాయ్ మే 26న బీజేడీ రాజ్యసభ పదవి వదిలి బీజేపీలో చేరారు. తిరిగి బీజేపీ నుంచి రాజ్యసభ ఎంపీగా ఎన్నికయ్యారు.ఆంధ్రప్రదేశ్‌లో ఎన్డీయే నాలుగు సీట్లు గెలుచుకోగా, గుజరాత్‌లోని నాలుగు సీట్లను కూడా ఎన్డీయే ఎగరేసుకుపోయింది. అయితే కర్ణాటకలో కాంగ్రెస్ 3 సీట్లు గెలుచుకోగా, బీజేపీ ఒక సీటు దక్కించుకుంది. మధ్యప్రదేశ్‌లోని మొత్తం 3 సీట్లు, రాజస్థాన్‌లోని 3 సీట్లలో రెండు సీట్లు బీజేపీ గెలుచుకుంది. అరుణాచల్ ప్రదేశ్, మణిపూర్‌లోని ఒక్కో స్థానాన్ని బీజేపీ దక్కించుకుంది. మేఘాలయలో ఎన్డీయే భాగస్వామి అయిన ఎన్‌పీపీ అక్కడి ఏకైక స్థానాన్ని గెలుచుకుంది. మహారాష్ట్ర, ఒడిశాలోనూ ఒక్కోసీటును ఎన్డీయే దక్కించుకోగా, తమిళనాడులోని ఏకైక స్థానాన్ని కాంగ్రెస్ గెలుచుకుంది.

ఏకగ్రీవంగా ఎన్నికైన రాజ్యసభ ఎంపీలు వీరే

ఆంధ్రప్రదేశ్:భాష్యం రామకృష్ణ (టీడీపీ), చింతకాయల విజయ్ (టీడీపీ), సాన సతీష్ బాబు (టీడీపీ), లింగమనేని రమేష్ (జనసేన)గుజరాత్:రాజూబాయ్ శుక్లా, మాన్‌సిన్హ్ పర్మార్, ముఖేష్ భాయ్ రథ్వా, జితేంద్ర కంజారియా (ముగ్గురూ బీజేపీ).కర్ణాటక:మల్లికార్జున్ ఖర్గే, మన్సూర్ అలీఖాన్, పవన్ ఖేరా (ముగ్గురూ కాంగ్రెస్), ఎం.నాగరజ (బీజేపీ).మధ్యప్రదేశ్:తరుణ్ చుగ్, రజనీశ్ అగర్వాల్, మహేశ్ కేవట్ (ముగ్గురూ బీజేపీ).రాజస్థాన్‌సతీష్ పూనియా (బీజేపీ), ఆల్కా గుర్జర్ (బీజేపీ), నీ రజ్ డాంగి (కాంగ్రెస్)అరుణాచల్ ప్రదేశ్:తై తగాక్ (బీజేపీ)మేఘాలయ:జేమ్ కె సంగ్మా (ఎన్‌పీపీ)మణిపూర్:అధికారిమయుహామ్ శారదా దేవి (బీజేపీ)తమిళనాడు:ప్రవీణ్ చక్రవర్తి (కాంగ్రెస్)మహారాష్ట్ర:రాజేంద్ర జైన్ (ఎన్‌సీపీ)ఒడిశా:దేబశీష్ సమంతరాయ్ (బీజేపీ)ఇక జార్ఖండ్, మిజోరంపైనే అందరి దృష్టికాగా, ఇప్పుడు అందరి దృష్టి జార్ఖాండ్, మిజోరం రాజ్యసభ ఎన్నికలపైనే ఉంది. జార్ఖాండ్‌లో రెండు రాజ్యసభ సీట్లు ఉండగా, ముగ్గురు పోటీలో ఉన్నారు. జార్ఖాండ్ ముక్తి మోర్చా (జేఎంఎం) నేత బైద్యనాథ్ రామ్, కాంగ్రెస్ అభ్యర్థిగా ప్రణవ్ ఝా, స్వతంత్ర అభ్యర్థి పరిమళ్ నాథ్వాని పోటీ చేస్తున్నారు. జార్ఖాండ్‌లో ఇండియా కూటమికి 56 మంది ఎమ్మెల్యేలు ఉండగా, ఒక్కో సీటు గెలుపొందడానికి 28 మంది ఎమ్మెల్యేల సంఖ్యా బలం కావాలి. ఎన్డీయేకు 24 మంది ఎమ్మెల్యేలు ఉన్నారు. జేఎల్‌కేఎంకు ఒక ఎమ్మెల్యే ఉన్నారు. మూడుసార్లు రాజ్యసభ ఎంపీగా ఉన్న నాథ్వాని గెలవాలంటే క్రాస్ ఓటింగ్ జరగాలి. మరోవైపు, మిజోరంలో ఒక రాజ్యసభ సీటు ఉండగా, జడ్‌పీఎం ప్రతినిధి కె.లాల్‌మ్‌ట్‌లాంగ్ కిమా, ఎంఎన్ఎఫ్ నేత జోథాన్‌సంగి హ్మార్ ఎన్నికల బరిలో ఉన్నారు. 40 మంది సభ్యుల మిజోరం అసెంబ్లీలో జడ్‌పీఎంకు 27 మంది, ఎంఎన్ఎఫ్‌కు 10 మంది ఎమ్మెల్యేలు ఉన్నారు. బీజేపీకి ఇద్దరు, కాంగ్రెస్‌కు ఒక ఎమ్మెల్యే ఉన్నారు.

# రెండేళ్లుగా సంక్షేమం, అభివృద్ధి, సుపరిపాలన

## సహకరిస్తున్నవారికి ధన్యవాదాలు సీఎం చంద్రబాబు




అమరావతి,ఐదు కోట్ల మంది ప్రజల అపార నమ్మకంతో ప్రజా ప్రభుత్వం బాధ్యతలు చేపట్టి నేటికి సరిగ్గా రెండేళ్లు. గత ప్రభుత్వం సవాళ్ల, సంక్షోభాలు, సమస్యలను వదిలి వెళ్తే... అన్నింటినీ అధిగమిస్తూ సంక్షేమం?అభివృద్ధి?సుపరిపాలన అందిస్తున్నామని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. అధికారాన్ని బాధ్యతగా, పాలకులు అంటే సేవకులుగా భావిస్తూ పనిచేస్తున్నాం. ప్రతి పౌరుడిని, ప్రతి కుటుంబాన్ని, ప్రతి వర్గాన్ని గెలిపించడమే అజెండాగా పని చేస్తున్నాం. వారి ఆశలు, ఆకాంక్షలు నెరవేరుస్తూ... రాష్ట్ర భవిష్యత్కు బాటలు వేస్తున్నాం. రెండేళ్ల పాలన పూర్తిచేసుకున్న సందర్భంగా రాష్ట్రాభివృద్ధిలో అడుగడుగునా సహకరిస్తున్న ప్రధాని నరేంద్ర మోదీ కి, కేంద్ర ప్రభుత్వానికి ప్రజల తరపున ధన్యవాదాలు చెబుతున్నాను. అటు కేంద్ర ప్రభుత్వ సహకారం, అటు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ భాగస్వామ్యంతో స్వర్ణాంధ్ర దిశగా అడుగులు వేస్తున్నామని అన్నారు.ఈ రెండేళ్ల ప్రయాణంలో అండగా ఉన్న రాష్ట్ర ప్రజలకు మనస్ఫూర్తిగా కృతజ్ఞతలు, ధన్యవాదాలు తెలుపుతున్నాను. రానున్న రోజుల్లో మరెన్నో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు చేసేందుకు ప్రజల మద్దతు, సహకారం కోరుతూన్నాని అన్నారు.

# ఏపీలో చీకటి పాలన పోయి.. ప్రజాపాలన వచ్చింది: సీఎం చంద్రబాబు



తిరుపతి, జూన్ 12: 2024 ఎన్నికల్లో కూటమి అఖండ విజయం సాధించిందని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. రాష్ట్రాన్ని గెలిపిద్దాం.. ప్రజాస్వామ్యాన్ని కాపాడదామని ప్రజలను కోరామని తెలిపారు. కూటమి ప్రభుత్వం రెండేళ్లు పూర్తైన సందర్భంగా రెండేళ్ల నమ్మకం, అభివృద్ధి, సంక్షేమం పేరుతో తిరుపతిలోని దామినేడులో బహిరంగ సభను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సీఎం ప్రసంగిస్తూ.. 2024లో 57 శాతం ఓట్ షేర్.. 94 శాతం స్ట్రయిక్ రేట్ సాధించామని చెప్పుకొచ్చారు. 2024లో రాష్ట్రాన్ని ప్రజలే కాపాడుకున్నారని అన్నారు. తన రాజకీయ ప్రయాణం తిరుపతిలోనే మొదలైందన్నారు. రాష్ట్రం, దేశం బాగుండాలని కోరుకునే వ్యక్తి పవన్ అని చంద్రబాబు వెల్లడించారు.వైసీపీ పాలనలో రాష్ట్రాన్ని విధ్వంసం చేశారని సీఎం విమర్శించారు. ప్రజా వేదిక కూల్చివేతతో జగన్ అరాచక పాలన మొదలైందన్నారు. కేంద్ర పథకాలు, సాగునీటి ప్రాజెక్టులను పక్కన పడేశారని మండిపడ్డారు. అప్పులు, అరాచకాలు, ఆర్థిక విధ్వంసం తప్ప జగన్ చేసిందేమీలేదని విమర్శించారు. అన్ని వ్యవస్థలను నిర్వీర్యం చేశారన్నారు. కేసులు, జైళ్లతో చీకటి పాలన సాగించారని దుయ్యబట్టారు. అలాంటి దశలో నాలుగోసారి సీఎంగా బాధ్యతలు స్వీకరించినట్లు తెలిపారు. ఏపీలో చీకటి పాలన పోయి.. ప్రజాపాలన వచ్చిందన్నారు. వెంటిలేటర్‌పై ఉన్న రాష్ట్రానికి ఆక్సిజన్ ఇచ్చి కేంద్రం బతికించిందని చెప్పుకొచ్చారు. అమరావతి, పోలవరం, రైల్వే జోన్ అంశాల్లో కేంద్ర సహకారం దక్కిందన్నారు. అన్ని వ్యవస్థలను గాడిలో పెడుతున్నామని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు.ఆర్థిక ఇబ్బందులున్నా.. ఇచ్చిన హామీలు నెరవేరుస్తున్నామని చంద్రబాబు తెలిపారు. ఎక్కడా లేనివిధంగా ఏపీలో సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్నామన్నారు. సంక్షేమం, అభివృద్ధి, సుపరిపాలన లక్ష్యాలతో ముందుకెళ్తున్నామని చెప్పారు. 63 లక్షల మందికి ఔఖీ భరోసా పెన్షన్లు అందజేశామని, ఎంతమంది పిల్లలుంటే అంతమందికీ తల్లికి వందనం పథకం ద్వారా డబ్బులు ఇస్తున్నట్లు తెలిపారు. అన్నదాత సుఖీభవ కింద రైతులకు ఏడాదికి రూ.20 వేలు అందజేస్తున్నామన్నారు. రైతులు, గీత కార్మికులు, వడ్డెర్లు, చేనేతలు సహా అన్ని వర్గాలను ఆదుకున్నామని తెలిపారు. ఖ4 ప్రయోగంతో ఆర్థిక అసమానతలను తగ్గించామన్నారు.21వ శతాబ్దం ప్రధాని మోదీదే అని సీఎం స్పష్టం చేశారు. ఆపరేషన్ సిందూర్‌తో దేశానికి మోదీ ఆత్మస్థైర్యం ఇచ్చారన్నారు. 2047 నాటికి భారత్ ప్రపంచంలోనే తిరుగులేని శక్తిగా మారుతుందని ధీమా వ్యక్తం చేశారు. మోదీ పాలనలో భారత్ ప్రతిష్ఠ పెరిగిందని వెల్లడించారు. తిరుపతిలో బుల్లెట్ ఫ్యాక్టరీ వస్తోందని, రాయలసీమ ఇప్పుడు బంగారుసీమ కాబోతోందన్నారు. వచ్చే నెలలో రాయలసీమ స్టీల్ ప్లాంట్‌ను ప్రారంభిస్తామని తెలిపారు. జొన్నవాడలో బంగారం వెలికితీస్తామన్నారు. గ్రీన్ ఎనర్జీ, సోలార్, విండ్ పవర్‌పై దృష్టి సారించినట్లు చెప్పారు. రాయలసీమను హార్టికల్చర్ హబ్‌గా తయారుచేస్తున్నామని తెలిపారు. రూ.లక్ష కోట్లతో రాయలసీమ ముఖచిత్రాన్ని కాపాడతామన్నారు. కల్యాణి డ్యామ్‌కు ఈ ఏడాది నీళ్లు తీసుకొస్తున్నామన్నారు. 3 రాజధానుల పేరుతో మూడుముక్కలాట ఆడారని మండిపడ్డారు. '3 రాజధానులు కాదు.. 3 ప్రాంతాల అభివృద్ధే లక్ష్యం' ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు.

# రాయలసీమలో రత్నాలు పండేలా చేసిన వ్యక్తి సీబీఎన్: మంత్రి లోకేశ్



తిరుపతి, జూన్ 12: కూటమి పాలనలో జేసీబీలు, దాడులు, హత్యలు, బూతులు లేవని మంత్రి నారా లోకేశ్ తెలిపారు. రెండేళ్ల కూటమి ప్రభుత్వ నమ్మకం, సంక్షేమంపై తిరుపతి దామినీడులో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో మంత్రి మాట్లాడుతూ.. వేంకటేశ్వరస్వామి జోలికి వెళ్లొద్దని నాటి సీఎంను హెచ్చరించామని.. దేవుడితో పెట్టుకుంటే పరిస్థితి ఏంటో ఇవాళ అనుభవిస్తున్నారని వ్యాఖ్యానించారు. రాయలసీమ అంటే ఎన్టీఆర్‌కు చాలా ప్రేమ అని తెలిపారు. నాడు కరువు వస్తే జోలె పట్టుకుని సీమ ప్రజలను ఆదుకున్నారని ఆనాటి జ్ఞాపకాలను గుర్తుచేశారు.రాయలసీమను రాయల్‌సీమగా మార్చామని మంత్రి చెప్పారు. రాయలసీమలో రత్నాలు పండేలా చేసిన వ్యక్తి సీబీఎన్ అని కొనియాడారు. గొడ్డలి పార్టీ అరాచక పాలన చూశామన్నారు. టీడీపీ జెండా లేకుండా చేస్తామని నాడు వైసీపీ నేతలు ప్రగల్భాలు పలికారని.. ఇవాళ ప్రజలే వైసీపీ జెండా పీకేసి టీమ్ 11 తీర్పు ఇచ్చారని సెటైర్ విసిరారు. వైసీపీ అరాచకాలు చూస్తూ ఊరుకోమని.. రెడ్‌బుక్ దాని పని అది చేసుకుంటూపోతుందని స్పష్టం చేశారు. రప్పా రప్పా అంటే చూస్తూ ఊరుకునేది లేదని హెచ్చరించారు. 'మనది గూగుల్... వాళ్లది గొడ్డలి. మనది ఫైటర్‌జెట్.. వాళ్లది ఫ్యాక్షన్.

# గ్రామసభ బలపడితేనే దేశం బలపడుతుంది: పవన్ కల్యాణ్



తిరుపతి: ప్రజాస్వామ్యంలో అంతిమ న్యాయనిర్ణేతలు ప్రజలేనని జనసేన అధ్యక్షులు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ పేర్కొన్నారు. 2024 ఎన్నికల్లో ప్రజలు ఇచ్చిన తీర్పు.. రాష్ట్ర భవిష్యత్‌కు కొత్త దిశను చూపిన చారిత్రాత్మక నిర్ణయమని అన్నారు. కూటమి ప్రభుత్వం రెండేళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా పవన్ కల్యాణ్ మాట్లాడుతూ.. ప్రజలు రెండేళ్ల క్రితం కేవలం అధికారాన్ని మాత్రమే కాకుండా బాధ్యతను కూడా అప్పగించారని చెప్పారు. ఆ బాధ్యతను నెరవేర్చేందుకు ఎన్డీఏ భాగస్వామ్య పక్షాలు సమష్టిగా కృషి చేస్తున్నాయని తెలిపారు.విశాఖ ఉక్కు కర్మాగారం ప్రైవేటీకరణను అడ్డుకోవడంలో ఎన్డీఏ భాగస్వామ్య పక్షాల సమష్టి ప్రయత్నాలు ఫలించాయని పవన్ పేర్కొన్నారు. రాష్ట్ర ప్రయోజనాల విషయంలో కేంద్రంతో సమన్వయం చేసుకుంటూ ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా నిర్ణయాలు తీసుకుంటున్నామని చెప్పారు. ప్రజా తీర్పు ఒక తరం భవిష్యత్‌కు నమ్మకాన్ని ఇచ్చిందని, రాష్ట్ర అభివృద్ధి, యువత భవిష్యత్, ఉపాధి అవకాశాల కోసం కూటమి ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోందని అన్నారు. ప్రజలు మౌనంగా ఉన్నా సరైన సమయంలో తమ తీర్పుతో చరిత్రను మార్చగలరని 2024 ఎన్నికలు మరోసారి నిరూపించాయని పేర్కొన్నారు. అహంకారం, విధ్వంసక రాజకీయాలపై ప్రజాస్వామ్యం సాధించిన విజయమే 2024 ఎన్నికల ఫలితమని పవన్ అభిప్రాయపడ్డారు.

# మీనాక్షికి దక్కని ఊరట..

## జోక్యం చేసుకోలేమన్న సుప్రీం ధర్మాసనం



న్యూ ఢిల్లీ, రాజ్యసభ ఎన్నికల నేపథ్యంలో కాంగ్రెస్ అభ్యర్థి మీనాక్షి నటరాజన్‌కు సుప్రీంకోర్టులో చుక్కెదురైంది. తెలంగాణలో నమోదైన ఓ క్రిమినల్ కేసు వివరాలను అఫిడవిట్‌లో వెల్లడించలేదనే కారణంతో ఆమె నామినేషన్‌ను రద్దుచేసిన ఈసీ నిర్ణయంలో జోక్యం చేసుకునేందుకు అత్యున్నత న్యాయస్థానం నిరాకరించింది. ఈ మేరకు జస్టిస్ పీకే మిశ్రా, జస్టిస్ ఏఎస్ చందుర్కర్‌లతో కూడిన ధర్మాసనం సదరు పిటిషన్‌ను కొట్టివేసింది. ఎన్నికల రిటర్నింగ్ ఆఫీసర్.. ఒకసారి నామినేషన్‌ను తిరస్కరించాక, ఏమైనా అభ్యంతరాలుంటే మళ్లీ ఎన్నికల సంఘాన్నే ఆశ్రయించాల్సిందేనని పేర్కొంది. ప్రస్తుత దశలో తాము నేరుగా జోక్యం చేసుకునే అవకాశం లేదని స్పష్టం చేసింది.పిటిషనర్ మీనాక్షి తరపున సీనియర్ న్యాయవాది అభిషేక్ సింగ్వీ వాదనలు వినిపిస్తూ.. కనీసం రెండేళ్ల శిక్ష విధించే అవకాశమున్న కేసులనే అభ్యర్థులు తప్పనిసరిగా వెల్లడించాల్సి ఉంటుందన్నారు. ప్రస్తుత కేసులో సమన్లు మాత్రమే జారీ అయ్యాయని ధర్మాసనానికి వివరించారు. అయినప్పటికీ రిటర్నింగ్ అధికారి తప్పుగా ధ్రువీకరిస్తూ.. నామినేషన్‌ను తిరస్కరించారని వాదించారు. దీనిపై స్పందిస్తూ, నామినేషన్ తిరస్కరణ విషయంలో తాము జోక్యం చేసుకోలేమన్న ధర్మాసనం.. గతంలో అలాంటి తీర్పులేమైనా ఉంటే న్యాయస్థానం దృష్టికి తీసుకురావాలని సూచించింది.అయితే.. అందుబాటులో ఉన్న డాక్యుమెంట్లను పరిశీలించిన అనంతరం మీనాక్షి సమర్పించిన ఫారం-26 అఫిడవిట్‌లో తెలంగాణ కేసు వివరాలు పొందుపరచలేదని రిటర్నింగ్ అధికారి అర్విండ్ శర్మ పేర్కొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులను చేర్పించాలి

**విద్యాభివృద్ధికి తోడ్పడాలి:జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్**

**బెలుగుప్ప మండలం కాలువపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్..**





కందనబోలు అనంతపురంప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులను పెద్దఎత్తున చేర్పించాలని జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ సంబంధిత అధికారులను ఆదేశించారు. శుక్రవారం వేసవి సెలవుల అనంతరం పాఠశాలలు పునఃప్రారంభం కాగా, బెలుగుప్ప మండలం కాలువపల్లి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థుల అడ్మిషన్లు, ఎన్రోల్మెంట్ ను జిల్లా కలెక్టర్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఎంతమంది విద్యార్థులు పాఠశాలలో చేరారు, ఆరో తరగతి, ఏడవ, తరగతి వారిగా ఎంతమంది విద్యార్థులు ఉన్నారు, ప్రైవేట్ పాఠశాల నుంచి ప్రభుత్వ పాఠశాలకు ఎంతమంది వచ్చారు, తదితర వివరాలు పాఠశాల హెచ్ఎంని అడిగి తెలుసుకున్నారు. ఇందులోభాగంగా విద్యార్థులకు పుస్తకాలు, యూనిఫామ్, సర్వేపల్లి రాధాకృష్ణ విద్యార్థి కిట్లను జిల్లా కలెక్టర్ పంపిణీ చేశారు.×- ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వేసవి సెలవుల అనంతరం ఈరోజు అన్ని పాఠశాలలు తెరుచుకోవడం జరిగిందన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులను మరింతమందిని చేర్పించాలని, విద్యాభివృద్ధికి తోడ్పాటు అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గుత్తి డివిజన్ ఎడ్యుకేషన్ అధికారి లక్ష్మన్న, ఎంఈఓలు గోవిందరాజులు, హరికృష్ణ, పాఠశాల హెడ్మాస్టర్ సుధామని, మండల డిప్యూటీ తహసీల్దార్, విద్యార్థులు, స్కూల్ కమిటీ చైర్మన్, సభ్యులు, తల్లిదండ్రులు, తదితరులు పాల్గొన్నారు.

# స్వల్ప వ్యయ నిర్వహణ పనులను వెంటనే చేపట్టాలి

**నగరపాలక కమిషనర్ చల్లా ఓబులేసు ఆదేశం**

**కనీస సదుపాయాల కల్పనలో జాప్యం తగదు**





కందనవోలు కర్నూలు నగర ప్రజలకు తాగునీటి సరఫరా, పారిశుద్ధ్యం, విద్యుత్ దీపాలు వంటి ప్రాథమిక సేవల్లో స్వల్ప వ్యయంతో ఎక్కువమందికి ప్రయోజనం చేయగలిగే పనులను వెంటనే చేపట్టాలని నగరపాలక సంస్థ చల్లా ఓబులేసు ఆదేశించారు. శుక్రవారం ఆయన ఏ.క్యాంపు చాణక్యపూరి కాలనీ, లక్ష్మీగార్డెన్స్, జొహరపురం, రాజేశ్వరి నగర్, ఎఫ్‌సిఐ కాలనీ, చల్లా వారి వీధి ప్రాంతాల్లో పారిశుద్ధ్య పనులను పరిశీలించారు. తాగునీటి సరఫరాపై స్థానికులకు ఆరా తీశారు. పుష్కార్టుల మరమ్మత్తులు, నీటి సమస్య తీవ్రత ఎక్కువ ఉన్న ప్రాంతాల్లో పైప్‌లైన్ల అనుసంధానం వంటి నిర్వహణ పనులకు వెంటనే ప్రతిపాదనలు రూపొందించాలని ఆదేశించారు. అదే విధంగా బళ్ళారి చౌరస్తా వద్ద బైపాస్ రహదారి నిర్మాణ పనులను పరిశీలించారు. యోగాంధ్ర కార్యక్రమంలో భాగంగా ఈ నెల 18న ఎస్‌ఏపి క్యాంపులో పారిశుద్ధ్య కార్మికులకు యోగాసనాలు కార్యక్రమం కోసం వేదికను పరిశీలించారు. రాజేశ్వరి నగర్ పార్కులో బెంచీలు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. అదేవిధంగా ప్రభుత్వ ఆసుపత్రిలో ఉన్న అన్న క్యాంటీన్ పరిశీలించారు. స్వచ్ఛత నాణ్యతపై ప్రజలతో మాట్లాడారు. బయట వరండాలో 12 టేబుల్స్ ఏర్పాటు చేయాలని ఆదేశించారు.కార్యక్రమంలో ఎస్ఈ రమణమూర్తి, ప్రజారోగ్య అధికారి డాక్టర్ ఎం.రఘు, డిఈఈ నరేష్, ఏఈ జనార్ధన్, శానిటేషన్ ఇంస్పెక్టర్ నాగేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

# "నీట్ "పరీక్ష ను కట్టుదిట్టంగా నిర్వహించాలి

**జూన్ 21 ఆదివారం రోజున నీట్ పరీక్ష జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ.సిరి**




కందనవోలు కర్నూలుఈ నెల 21వ తారీకున " నీట్ " పరీక్ష ప్రశాంత వాతావరణంలో ఎటువంటి లోపాలు లేకుండా కట్టుదిట్టంగా జరిపించాలని సమావేశంలో అధికారులను జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ.సిరి ఆదేశించారు.శుక్రవారం కలెక్టరేట్ మినీ కాన్ఫరెన్స్ హాల్ లో నీట్ పరీక్ష ఏర్పాట్ల పై సంబంధిత అధికారులతో సమావేశాన్ని జిల్లా కలెక్టర్ ఏ.సిరి నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... మే నెల లో నీట్ పరీక్ష నిర్వహించిన విధంగానే కట్టుదిట్టంగా జూన్ 21న పరీక్ష యధాతధంగా ఎటువంటి లోపాలు లేకుండా నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. ఇప్పుడు కూడా 16 పరీక్ష కేంద్రాలలో పరీక్ష నిర్వహించబడుతుంది ని గతంలో ఉన్న ఒక కేంద్రం తొలగించి మరొక కేంద్రం ను ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు.పరీక్ష వ్రాసే విద్యార్థులకు పరీక్ష హాల్ మంచి వాతావరణం తో పరిశుభ్రమైన గాలి , వెలుతురు తో ఉండాలని, శుభ్రమైన త్రాగునీరు అందుబాటులో ఉండాలని ఆదేశించారు. నీట్ పరీక్ష మధ్యాహ్నం 2 నుండి 5 గంటల వరకు జరుగుతుందని , విద్యార్థులు అందరూ బయోమెట్రిక్ అటెండెన్స్ వేయించుకొని మరియు అన్ని తనిఖీలు చేయించుకుని మధ్యాహ్నం 1:30 గంటల లోగా పరీక్ష హాలు లోకి చేరుకోవాలని , పరీక్ష హాలులోకి ఎవరు కూడా సెల్ ఫోన్లు , ఎలక్ట్రానిక్ గ్యాడ్జెట్స్ తీసుకొని రాకూడదని వాటిని బయటనే పెట్టి రావాలని తెలిపారు. నీట్ పరీక్ష రోజు కరెంటు సరఫరా నిరంతరాయంగా కొనసాగాలని అందుకు కావలసిన ఏర్పాట్లు చేసుకోవాలని ట్రాన్స్కో ఈ ఈ విజయ భాస్కర్ ను ఆదేశించారు. ఒక ఏఎన్ఎం తో ఓ ఆర్ ఎస్ , పెయిన్ కిల్లర్స్, ఫస్ట్ ఎయిడ్ కిట్ మొదలగు మందులతో ప్రతి సెంటర్ లో మెడికల్ క్యాంపు ఏర్పాటు చేయాలని అవసరం మేరకు అంబులెన్స్ లు అందుబాటులో ఉంచుకోవాలని , నడవలేని అన్యదా సమర్ధులైన విద్యార్థులకు వీల్ చైర్స్ సౌకర్యం అవసరం మేరకు కల్పించాలని , సంబంధిత డాక్టర్ల ఫోన్ నెంబర్లు సూపరింటెండెంట్లకు తెలియజేయాలని డిప్యూటీ డి ఎం ఎం హెచ్ ఓ భాస్కర్ ను ఆదేశించారు. వర్షాకాలం కావున పరీక్షా కేంద్రం బయట టెంపరరీ వాటర్ ప్రూఫ్ టెంట్లు కూడా ఏర్పాటు చేసుకోవాలని కోఆర్డినేటర్ పాయల్ ప్రియదర్శిని ఆదేశించారు.4,928 మంది విద్యార్థులు 16 కేంద్రాలలో పరీక్ష రాస్తూ ఉన్నందున వారి అవసరం మేరకు అన్ని పరీక్షా కేంద్రాలకు ఉదయం 11-30 గంటల నుండి కర్నూలు ఆర్టీసీ బస్టాండ్ నుండి " నీట్ పరీక్ష స్పెషల్ " బస్సు గా పేరు పెట్టి బస్సులు నడపాలని ఆర్టీసీ డిపో మేనేజర్ సుధారాణి ని ఆదేశించారు.ఈ సమావేశాన్ని ఉద్దేశించి ఎస్పి విక్రాంతి పాటిల్ మాట్లాడుతూ...నీట్ పరీక్ష రోజున కర్నూలు పట్టణంలో ఎక్కడ ట్రాఫిక్ కు అంతరాయం కలగకుండా చేస్తామని , 16 కేంద్రాలలో పరీక్ష నిర్వహణకు కావలసిన బందోబస్తు , క్వశ్చన్ పేపర్ల తరలింపుకు కూడా ఏర్పాటు చేస్తామని ఎస్పీ తెలియజేశారు. పరీక్ష కేంద్రాల వద్ద తనిఖీ చేయు దగ్గర మరియు పరీక్ష హాలులో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని నిర్వాహకులను కోరారు. ఈ సమావేశానికి నీట్ పరీక్ష కోఆర్డినేటర్ లు పాయల్ ప్రియదర్శిని (ప్రిన్సిపాల్ కె.వి ) ,డాక్టర్ కే సత్యబాబు (ప్రొఫెసర్ ట్రిపుల్ ఐటి డిఎం ) ,డెప్యూటీ డిఎం హెచ్ ఓ డాక్టర్ భాస్కర్ , డి సి లేబర్ వెంకటేశ్వర్లు , కర్నూలు రూరల్ తాహసిల్దార్ రమేష్, అర్బన్ తాహసిల్దార్ రవి మరియు చీఫ్ సూపరిండెంట్ లు పాల్గొన్నారు.

# విద్యార్థులు చదువుపై దృష్టి సారించి ఉన్నత లక్ష్యాలను సాధించాలి

**బాల్య వివాహాలను అరికట్టడంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి - జిల్లా కలెక్టర్ డా. ఏ. సిరి**





కందనవోలు కర్నూలువిద్యార్థులు చదువుపై దృష్టి సారించి ఉన్నత లక్ష్యాలను సాధించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ. సిరి పేర్కొన్నారు. శుక్రవారం తుగ్గలి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేసి పాఠశాల నిర్వహణ, విద్యా బోధన, మౌలిక సదుపాయాల స్థితిగతులను పరిశీలించారు.ఈ సందర్భంగా పాఠశాలలోని వివిధ తరగతి గదులను సందర్శించి విద్యార్థుల హాజరు, బోధనా విధానాలు, తరగతి గదుల పరిశుభ్రత, విద్యా వాతావరణం తదితర అంశాలను పరిశీలించారు. అనంతరం విద్యార్థులతో ప్రత్యక్షంగా ముచ్చటించి వారి విద్యా ప్రగతి, భవిష్యత్ లక్ష్యాల గురించి తెలుసుకున్నారు. విద్యార్థులు ఎట్టి పరిస్థితుల్లోనూ చదువును మధ్యలో నిలిపివేయకుండా క్రమశిక్షణతో విద్యాభ్యాసాన్ని కొనసాగించాలని కలెక్టర్ సూచించారు. విద్య ద్వారానే జీవితంలో ఉన్నత స్థానాలను చేరుకోవచ్చని, ప్రతి విద్యార్థి తన లక్ష్యాన్ని నిర్దేశించుకుని కష్టపడి చదివితే విజయాన్ని సాధించగలడని తెలిపారు. పాఠశాల స్థాయి నుంచే మంచి అలవాట్లు, విలువలు అలవరుచుకోవాలని సూచించారు.అలాగే బాల్య వివాహాలు సమాజానికి హానికరమని, బాలికల విద్యకు ఆటంకం కలిగిస్తాయని పేర్కొన్నారు. తమ పరిసర ప్రాంతాల్లో లేదా గ్రామాల్లో బాల్య వివాహాలు జరుగుతున్నట్లు తెలిసిన వెంటనే ఉపాధ్యాయులు, ప్రధానోపాధ్యాయులు లేదా సంబంధిత అధికారులకు సమాచారం అందించాలని విద్యార్థులకు సూచించారు. బాల్య వివాహాల నిర్మూలనలో విద్యార్థులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు సమిష్టిగా బాధ్యత వహించాలని అన్నారు.పాఠశాల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడంతో పాటు ప్రతి విద్యార్థి వ్యక్తిగత పరిశుభ్రతకు కూడా ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. విద్యార్థులలో ఆత్మవిశ్వాసం పెంపొందించేలా ఉపాధ్యాయులు కృషి చేయాలని, ప్రతి విద్యార్థి విద్యలో రాణించేలా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఉపాధ్యాయులకు దిశానిర్దేశం చేశారు.అనంతరం జిల్లా కలెక్టర్ విద్యార్థులకు ప్రభుత్వం ఉచితంగా అందిస్తున్న పాఠ్యపుస్తకాలను పంపిణీ చేశారు. పాఠ్యపుస్తకాలను సద్వినియోగం చేసుకుని క్రమశిక్షణతో చదివి విద్యలో మంచి ప్రతిభ కనబరచాలని విద్యార్థులకు సూచించారు.ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ నూరుల్ ఖమర్, జిల్లా విద్యాధికారి జి. సుధాకర్, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# నేడు అభయ్ రామ్ జన్మదిన వేడుకలు




కందనవోలు కర్నూలు కర్నూలు నగరంలో ప్రవళిక లింగస్వామి దంపతుల ప్రథమ పుత్రుడు వనమాల అభయ్ రామ్ నాల్గవ సంవత్సరం జన్మదిన వేడుకలు శనివారం ఘనంగా జరుగును అని మనం పత్రిక విలేఖరి సుబ్బన్న ఒక ప్రకటనలో తెలిపారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత మూడు సంవత్సరాలు అభయ్ రాము ను ఆశీర్వాదకరంగా దేవుడు కాపాడి నాలుగవ సంవత్సరంలోకి అడుగు పెడుతున్న సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు ఈ వేడుకలు కర్నూల్ పాత్రికేయులు ఆర్ రామకృష్ణ, కే రాఘవేంద్ర గౌడ్ శ్రీనివాసులు నరసింహ తదితర పాత్రికేయులు పాల్గొని ముందుగా కేక్ కట్ చేసి అనంతరం ప్రభుత్వ సర్వజన వైద్యశాల లోని రోగులకు పండ్లు, బ్రెడ్లు పంచబడునని తెలిపారు.

# డా.గురురాజును మర్యాదపూర్వకంగా కలిసిన బొజ్జమ్మ, రామచంద్ర నాయుడు..



కందనవోలు న్యూస్:రాష్ట్ర వాల్మీకి కార్పొరేషన్ చైర్మన్ కప్పట్రాళ్ల బొజ్జమ్మ, దేవనకొండ మాజీ ఎంపీపీ రామచంద్ర నాయుడు శుక్రవారం విజయవాడలో డాక్టర్ గురురాజును మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆలూరు నియోజకవర్గ అభివృద్ధి, పార్టీ బలోపేతం, భవిష్యత్ రాజకీయ కార్యాచరణపై సుదీర్ఘంగా చర్చించినట్లు బోజ్జమ్మ తెలిపారు. నియోజకవర్గ ప్రజల సంక్షేమం, అభివృద్ధికి సంబంధించిన పలు అంశాలపై అభిప్రాయాలను పంచుకున్నామని పేర్కొన్నారు. పార్టీని గ్రామస్థాయి నుంచి మరింత బలోపేతం చేసే దిశగా సమన్వయంతో ముందుకు సాగాలని ఈ సమావేశంలో నిర్ణయించినట్లు వెల్లడించారు.

# రక్తదానం ప్రాణదానం తో సమానం....రక్తదాన శిబిరం ఏర్పాటు స్ఫూర్తిదాయకం...జిల్లా కలెక్టర్ ఓ. ఆనంద్





కందనవోలు రాయదుర్గంరక్తదానం చేయడం ద్వారా ఒకప్రాణాన్నికాపాడినవారమవుతారని రక్తదానం ప్రాణ దానంతో సమానమని జిల్లా కలెక్టర్ ఓ .ఆనంద్ తెలిపారు. శుక్రవారంఉదయంరాయదుర్గం నియోజకవర్గం లోని ఆవులదట్ల గ్రామంలో ఆంధ్రప్రదేశ్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ (ఏపీయూడబ్ల్యూజే) ఆధ్వర్యంలో నియోజకవర్గ పరిధిలో నిర్వహించిన మెగా రక్తదాన శిబిరాన్ని జిల్లాకలెక్టర్ కార్యక్రమాన్ని ముఖ్యంగా అతిథిగా విచ్చేసి మెగా బ్లడ్ క్యాంప్ ను సందర్శించారు. ఈసందర్భంగానిర్వాహకులనుఅభినందిస్తూభవిష్యత్తులో కూడా స్ఫూర్తిదాయకంగా ప్రజలకుఉపయోగపడేవిధంగా పలు సేవా కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. ఈరోజు ఇంత పెద్ద ఎత్తున మానవతా దృక్పథంతో నిర్వహించినఈకార్యక్రమంలో పాల్గొనడం తనకెంతో సంతోషంగా ఉందన్నారు.అనంతరం జిల్లా కలెక్టర్ మీడియాతో మాట్లాడుతూ రక్త దాతలు రక్తదానం చేసి సాటి మనిషి ప్రాణాలు కాపాడడంలో మించిన దానం మరొకటి లేదని రక్తదానం చేసి ప్రాణదాతలు కావాలని పిలుపునిచ్చారు. రక్తదానం చేయడంలో ఎలాంటి అపోహాలు పెట్టుకోవద్దని సూచించారు. అన్ని వర్గాల ప్రజలకు అత్యవసర పరిస్థితుల్లో ఉన్నవారికి రక్తం అందక ఇబ్బంది పడకూడదని ఉద్దేశంతోఈరోజుస్వచ్ఛందంగా రక్తదానం చేయడం ఎంతో స్ఫూర్తిదాయకం ఆదర్శనీయ మైందన్నారు. ముఖ్యంగా పేదలకుఎంతోఉపయోగకరంగా ఉంటుందన్నారు. ముఖ్యంగా ప్రమాద సమయాల్లో, గర్భిణీ స్త్రీల ప్రసవాలకు ఇతర ముఖ్య సమయాలలో రక్తదానం చేయడం వల్ల ఎలాంటి బలహీనత రాదని అంతేగాక శరీరంలో కొత్త రక్తం తయారై ఆరోగ్యం కూడా బాగుంటుందని ప్రతి ఒక్కరు భయాన్ని విడి విరివిగా రక్త దానం చేయడానికి ముందుకు రావాలని జిల్లా కలెక్టర్ కోరారు. తాను కూడా కాలేజీలో విద్యార్థి దశలో ఉన్నప్పుడు అనేక సందర్భాల్లో రక్తదానం చేశానని జిల్లా కలెక్టర్ గుర్తు చేశారు. జిల్లాలో అనీమియా వ్యాధితో బాధపడుతున్న రోగులకు కూడా రక్తదానం లాంటిసేవలు ఎంతో ఉపయోగంగాఉంటుందన్నారు. సమాజ సేవలో భాగంగా ఏపీయూడబ్ల్యూజే ఆధ్వర్యంలో నిర్వహించిన బృహత్తర కార్యక్రమం ఆపదలో ఉన్న వారికి ఎంతగానోదోహదపడుతుందని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు.రక్తదాతలు ప్రభుత్వ బ్లడ్ బ్యాంక్ రెడ్ క్రాస్ సొసైటీ లేదా ప్రైవేట్ సంస్థలలో స్వచ్ఛందంగా రక్తదానం చేయాల్సిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా .ఈ.బీ.దేవి, మెడికల్ ఆఫీసర్ డా. రాజేంద్రప్రసాద్ , డిప్యూటీ డెమో లక్ష్మీనారాయణ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ప్రవీణ్, అయూఫ్ , తాలూకా అధ్యక్షుడు కమలాక్షుడు తాలూకా జనరల్ సెక్రెటరీ గురు ప్రసాద్ ,ప్రచార కార్యదర్శి ఆవుల మనోహర్ కౌన్సిల్ మెంబర్ కె.పి. కుమార్ యూనియన్ నాయకులు, జర్నలిస్టులు, ప్రజలు రక్తదాతలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# మీనాక్షి నటరాజన్ రాజ్యసభ నామినేషన్ తిరస్కరణ

**ప్రజాస్వామ్యాన్ని కూనీ చేయడమే అనంతరత్నం, కాంగ్రెస్ పార్టీ కోడుమూరు అసెంబ్లీ ఇన్‌చార్జ్కోడుమూరులోని కాంగ్రెస్ పార్టీ క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో**





కందనవోలు కర్నూలు కాంగ్రెస్ పార్టీ కోడుమూరు అసెంబ్లీ ఇన్‌చార్జ్ అనంతరత్నం మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకురాలు, మీనాక్షి నటరాజన్ రాజ్యసభ నామినేషన్‌ను తిరస్కరించడం ప్రజాస్వామ్య స్ఫూర్తిని దెబ్బతీసే చర్య అని అన్నారు.ఇది కేవలం ఒక వ్యక్తికి సంబంధించిన అంశం కాదని, రాజ్యాంగం కల్పించిన హక్కులు మరియు పార్లమెంటరీ ప్రజాస్వామ్య విలువలను అణగదొక్కే ప్రయత్నమని ఆయన పేర్కొన్నారు. నిబంధనల పేరుతో రాజకీయ కక్ష సాధింపు కోసం సాంకేతిక కారణాలను చూపి జాతీయ స్థాయి మహిళా నాయకురాలి నామినేషన్‌ను అడ్డుకోవడం వెనుక రాజకీయ కుట్ర స్పష్టంగా కనిపిస్తోందని విమర్శించారు.పార్లమెంటులో మహిళల ప్రాతినిధ్యం పెంచాలని ఒకవైపు చెప్పుకుంటూ, అవకాశం వచ్చినప్పుడు మహిళా నాయకురాలిని అడ్డుకోవడం అధికార పక్షం ద్వంద్వ వైఖరికి నిదర్శనమని అన్నారు. గాంధేయవాదిగా, ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడే నాయకురాలిగా గుర్తింపు పొందిన మీనాక్షి నటరాజన్ నామినేషన్ తిరస్కరణ మహిళా సాధికారతకు కూడా దెబ్బ అని పేర్కొన్నారు.ఎన్నికల ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించాల్సిన వ్యవస్థలు అధికార పక్షం ఒత్తిళ్లకు తలొగ్గితే ప్రజల విశ్వాసం సన్నగిల్లుతుందని, ఇది ప్రజాస్వామ్యానికి గొడ్డలిపెట్టుతో సమానమని ఆయన అన్నారు. ఇటువంటి చర్యలు రేపటి తరాలకు ప్రమాదకర సంకేతాలు పంపుతాయని ఆందోళన వ్యక్తం చేశారు.కాంగ్రెస్ పార్టీ ఈ నిర్ణయాన్ని తీవ్రంగా ఖండిస్తోందని, నామినేషన్ తిరస్కరణపై న్యాయపరమైన మరియు ప్రజాస్వామ్యబద్ధమైన మార్గాల్లో పోరాటం కొనసాగిస్తామని అనంతరత్నం స్పష్టం చేశారు.

## కూటమి రెండేళ్ల పాలన మోసం, దగా, వెన్నుపోటుతో నిండింది..ఎమ్మెల్యే బుసినే విరుపాక్షి మండిపాటు..

కందనవోలు న్యూస్:రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండేళ్లు పూర్తయిన సందర్భంగా వైఎస్సార్సీపీ ఆధ్వర్యంలో ఆలూరు నియోజకవర్గ కేంద్రంలో శుక్రవారం భారీ నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ సర్కిల్ నుంచి చెక్‌పోస్ట్ వరకు భారీ ర్యాలీ చేపట్టి ప్రభుత్వ వ్యతిరేక నినాదాలు చేశారు. అనంతరం స్థానిక ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆలూరు ఎమ్మెల్యే బుసినే విరుపాక్షి మాట్లాడుతూ, చంద్రబాబు నాయుడు ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయకుండా ప్రజలను మోసం చేశారని ఆరోపించారు.ఐదు తొలి సంతకాలు పేరుతో ప్రచారం చేసిన హామీలు అమలు కాలేదని, మెగా డీఎస్సీ పేరుతో యువతను మభ్యపెట్టారని విమర్శించారు. వైఎస్సార్సీపీ ప్రభుత్వ హయాంలో ఇప్పటికే నోటిఫికేషన్ ఇచ్చిన పోస్టులను రద్దు చేసి, అదే పోస్టులను కలిపి మెగా డీఎస్సీగా ప్రకటించి చివరకు లీకులు, అవకతవకలు, అక్రమాలకు పాల్పడ్డారని ఆరోపించారు. రాష్ట్రంలో ప్రజలకు వ్యవస్థలపై నమ్మకం లేకుండా పోయిందని, అన్ని వర్గాల ప్రజలు ప్రభుత్వంపై తీవ్ర అసంతృప్తితో ఉన్నారని పేర్కొన్నారు. అనంతరం వైఎస్సార్సీపీ నాయకుడు వైకుంఠం మల్లికార్జున చౌదరి, సురేందర్ రెడ్డి మాట్లాడుతూ, గత వైఎస్సార్సీపీ ప్రభుత్వంలో గ్రామ స్వరాజ్య సాధన లక్ష్యంతో అత్యంత పారదర్శకంగా లక్షా 30 వేలకుపైగా ఉద్యోగాలను భర్తీ చేసి చరిత్ర సృష్టించామని తెలిపారు. గ్రామ, వార్డు సచివాలయాల నియామక ప్రక్రియను నాలుగు నెలల్లో పూర్తిచేసి యువతకు శాశ్వత ఉద్యోగాలు కల్పించామని గుర్తు చేశారు. ప్రస్తుతం మెగా డీఎస్సీ పేరుతో నిర్వహించిన నియామకాల్లో గందరగోళం నెలకొని అభ్యర్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారని విమర్శించారు.నియోజకవర్గ పరిశీలకులు రామచంద్రారెడ్డి మాట్లాడుతూ, ఎన్నికల సమయంలో పెట్రోల్, డీజిల్ ధరలు తగ్గిస్తామని హామీ ఇచ్చిన ప్రభుత్వం మాట తప్పిందన్నారు. సూపర్-6 హామీలు, ఆడబిడ్డ నిధి, నిరుద్యోగ భృతి, మహిళల సంక్షేమ పథకాలు, ఇతర ఎన్నికల హామీల అమలులో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని ఆరోపించారు. ప్రజలను మోసం చేసిన కూటమి ప్రభుత్వంపై గ్రామ గ్రామాన వ్యతిరేకత పెరుగుతోందని, రానున్న రోజుల్లో ప్రజలే తగిన గుణపాఠం చెబుతారని అన్నారు.ఈ నిరసన కార్యక్రమంలో ఆలూరు, ఆస్పరి, దేవనకొండ, హోళగుంద, హాలహర్వి, చిప్పగిరి మండలాలకు చెందిన వైఎస్సార్సీపీ నాయకులు, కార్యకర్తలు, రైతులు, మహిళలు, యువకులు, పార్టీ అనుబంధ విభాగాల ప్రతినిధులు, రాష్ట్ర, జిల్లా కమిటీ సభ్యులు, జడ్పీటీసీలు, ఎంపీపీలు, సర్పంచులు, ఎంపీటీసీలు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. కార్యక్రమం మొత్తం ప్రభుత్వ వ్యతిరేక నినాదాలతో హోరెత్తింది.



# పారదర్శకమైన ఓటరు జాబితా రూపకల్పనకు సహకరించండి

**బూత్ ఏజెంట్లకు కర్నూలు ఆర్వో, కమిషనర్ చల్లా ఓబులేసు విజ్ఞప్తి**

**ఎస్ఐఆర్‌పై ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించాలి**

**ఈ నెల 15 నుంచి ఇంటింటికీ బీఎల్‌వోలుX అర్హులైన ఏ ఒక్క ఓటు తొలగించబడదు**

**పత్రాలు, వివరాలను ప్రజలు ఇప్పుడే సిద్ధం చేసుకోవాలి**





కందనవోలు కర్నూలు భారత ఎన్నికల సంఘం దేశవ్యాప్తంగా చేపడుతున్న ప్రత్యేక ఓటరు జాబితా సవరణ కార్యక్రమం (స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ - ఎస్ఐఆర్)ను సమర్థవంతంగా పూర్తి చేసేందుకు రాజకీయ పార్టీలు, బూత్ లెవెల్ ఏజెంట్లు (బీఎల్‌ఏలు), ప్రజలు సమిష్టిగా సహకరించాలని కర్నూలు అసెంబ్లీ నియోజకవర్గ ఎన్నికల రిటర్నింగ్ అధికారి, నగరపాలక సంస్థ కమిషనర్ చల్లా ఓబులేసు కోరారు. శుక్రవారం స్థానిక బాలాజీ నగర్‌లోని కర్నూలు కన్వెన్షన్ హాల్‌లో కర్నూలు అసెంబ్లీ నియోజకవర్గానికి చెందిన బీఎల్‌ఏలకు ఎస్ఐఆర్‌పై ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఎస్ఐఆర్ లక్ష్యాలు, విధివిధానాలు, బీఎల్‌ఏల పాత్ర, ప్రజల బాధ్యతలపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు.ఈ సందర్భంగా ఆర్వో మాట్లాడుతూ.. ఓటరు జాబితాను మరింత పారదర్శకంగా, ఖచ్చితంగా, తప్పులులేనిదిగా రూపొందించడమే ఎస్ఐఆర్ ముఖ్య ఉద్దేశమని తెలిపారు. అర్హులైన ఓటర్ల పేర్లు జాబితాలో ఉండేలా చూడటంతో పాటు, మరణించిన వారు, శాశ్వతంగా ఇతర ప్రాంతాలకు మారిన వారు, నకిలీ లేదా ద్వంద్వ నమోదులను గుర్తించి సరిచేయడం ఈ ప్రక్రియలో భాగమన్నారు. అర్హత కలిగిన ఏ ఓటును తొలగించబడదని స్పష్టం చేశారు.ఈ నెల 15వ తేదీ నుంచి బూత్ లెవెల్ ఆఫీసర్లు (బీఎల్‌వోలు) ఇంటింటికీ వెళ్లి ఎన్యుమరేషన్ పంపిణీ కార్యక్రమం నిర్వహిస్తారని తెలిపారు. ప్రతి ఓటరికి రెండు ఎన్యుమరేషన్ ఫారాలు అందజేస్తారని, వాటిని ఓటర్లు స్వయంగా పూర్తి చేసి బీఎల్‌వోలకు అందించాలని సూచించారు. ఒక ఫారంపై బీఎల్‌వో సంతకం చేసి రసీదు రూపంలో ఓటరుకు తిరిగి అందజేస్తారని వివరించారు.ప్రజలు తమ ఈపిక్ (ఓటరు గుర్తింపు కార్డు), రెండు పాస్‌పోర్ట్ సైజు ఫొటోలు, కుటుంబ సభ్యుల ఓటరు వివరాలు సిద్ధంగా ఉంచుకోవాలని కోరారు. 2002 సంవత్సరానికి సంబంధించిన ఓటరు జాబితా వివరాలు, పోలింగ్ కేంద్రం నంబర్, పార్ట్ నంబర్, వరుస సంఖ్య, తల్లిదండ్రులు, తాతలు, అమ్మమ్మలు, నానమ్మల ఈపిక్ వివరాలు అందుబాటులో ఉంటే మ్యాపింగ్ ప్రక్రియ మరింత సులభంగా జరుగుతుందని తెలిపారు. వివాహానంతరం ఇతర ప్రాంతాలకు వెళ్లిన మహిళలు, ఇటీవల ఓటరుగా నమోదు చేసుకున్న వారు తమ కుటుంబ సభ్యుల ఓటరు వివరాలను ముందుగానే సిద్ధం చేసుకోవాలని సూచించారు.బీఎల్‌ఏలు ఎస్ఐఆర్‌పై ప్రజలకు విస్తృతంగా అవగాహన కల్పించాలని, డ్రాఫ్ట్ ఓటరు జాబితా ప్రచురణ అనంతరం పేర్లు, వివరాలు సరిచూసుకునేలా ప్రజలను ప్రోత్సహించాలని కోరారు. ఓటరు జాబితాలో చేర్పులు, సవరణలు, అభ్యంతరాలకు సంబంధించిన దరఖాస్తులను నిబంధనల మేరకు పరిశీలించి సమర్పించాల్సిన బాధ్యత బీఎల్‌ఏలపై ఉందన్నారు. ప్రజాస్వామ్యానికి మూలాధారమైన ఓటరు జాబితా తయారీలో రాజకీయ పార్టీలు, బీఎల్‌ఏలు, ప్రజలందరూ బాధ్యతాయుతంగా వ్యవహరించి ఎన్నికల సంఘానికి సహకరించాలని విజ్ఞప్తి చేశారు.కార్యక్రమంలో తహశీల్దార్ రవికుమార్, డిప్యూటీ తహశీల్దార్ ధనుంజయ, వివిధ రాజకీయ పార్టీల బూత్ లెవెల్ ఏజెంట్లు పాల్గొన్నారు.

# యోగాను నిత్యజీవితంలో భాగంగా చేసుకుని ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణానికి కృషి చేయాలి

***జూన్ 21న లక్ష మందితో జిల్లా వ్యాప్తంగా భారీ యోగా కార్యక్రమం***

***యోగాంధ్ర-2026 విజయవంతానికి ప్రజలందరూ భాగస్వాములు కావాలి***

***జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి పిలుపు***







కందనవోలు నంద్యాలరాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న యోగాంధ్ర-2026 కార్యక్రమంలో భాగంగా శుక్రవారం మహానంది దేవస్థానం ప్రాంగణంలో నిర్వహించిన సామూహిక యోగా కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ సూరజ్ ధనుంజయ్, వివిధ శాఖల జిల్లా అధికారులు, యోగా సాధకులు, విద్యార్థులు, యువత, ప్రభుత్వ ఉద్యోగులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు మరియు పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొని యోగాభ్యాసం చేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ యోగా ద్వారా శారీరక దృఢత్వంతో పాటు మానసిక ప్రశాంతత, ఏకాగ్రత పెంపొందుతాయని తెలిపారు. నిత్యం 30 నుంచి 45 నిమిషాల పాటు యోగాభ్యాసం చేయడం ద్వారా ఒత్తిడి తగ్గి ఆరోగ్యవంతమైన జీవనశైలి అలవడుతుందని పేర్కొన్నారు. వ్యక్తిగత, వృత్తిపరమైన జీవితాల్లో సమతుల్యత సాధించడంలో యోగా కీలక పాత్ర పోషిస్తుందని, నాయకత్వ లక్షణాలు, జట్టు భావన వంటి విలువలను కూడా పెంపొందిస్తుందని వివరించారు.జూన్ 21న జరగనున్న అంతర్జాతీయ యోగా దినోత్సవం నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం యోగాంధ్ర-2026 కార్యక్రమాలను విస్తృతంగా నిర్వహిస్తోందన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సంకల్పంతో జూన్ 7న ప్రారంభమైన ఈ కార్యక్రమాలు జూన్ 21 వరకు గ్రామ, వార్డు, మండల, జిల్లా స్థాయిల్లో నిరంతరాయంగా కొనసాగుతున్నాయని తెలిపారు. యోగాపై ఆసక్తి కలిగిన ప్రతి ఒక్కరూ యోగాంధ్ర యాప్ ద్వారా నమోదు చేసుకొని అంతర్జాతీయ యోగా దినోత్సవానికి సిద్ధం కావాలని కలెక్టర్ ప్రజలకు పిలుపునిచ్చారు. జిల్లాలో ఇప్పటికే శ్రీశైలం దేవస్థానం, మహానంది దేవస్థానాల్లో యోగా కార్యక్రమాలను విజయవంతంగా నిర్వహించినట్లు తెలిపారు.జూన్ 17న జిల్లాకు కేటాయించిన ప్రత్యేక థీమ్ ఆధారంగా యోగాంధ్ర అసోసియేషన్ సభ్యులందరితో కలిసి ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు వెల్లడించారు. అలాగే జూన్ 21న జిల్లా వ్యాప్తంగా గ్రామ స్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు సుమారు ఒక లక్ష మందితో భారీ యోగా కార్యక్రమం నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఈ సందర్భంగా యోగా ప్రదర్శన ఇచ్చిన మహిళా బృందాన్ని కలెక్టర్ ప్రత్యేకంగా అభినందించారు. యోగా శిక్షణ అందించిన రమ్యతో పాటు ప్రదర్శనలో పాల్గొన్న ఐదుగురు సభ్యులు మహిళలే కావడం విశేషమని పేర్కొన్నారు. మహిళల భాగస్వామ్యాన్ని ప్రోత్సహించే ఉద్దేశంతో ఈ ప్రత్యేక ప్రదర్శన ఏర్పాటు చేసినట్లు తెలిపారు. జాతీయ స్థాయి యోగా పోటీల్లో ప్రతిభ కనబరిచి ఛాంపియన్‌గా నిలిచిన వందితను కలెక్టర్ ప్రత్యేకంగా అభినందించి, యువతకు ఆదర్శంగా నిలవాలని ఆకాంక్షించారు. వర్షం కురుస్తున్నప్పటికీ ఉదయం నుంచే కార్యక్రమాన్ని సమర్థవంతంగా నిర్వహించిన తహసీల్దార్, ఎంపీడీవో, ఆర్డీవో, మహానంది దేవస్థానం ఈఓ, జిల్లా యంత్రాంగం, ఆయుష్ మరియు వైద్య బృందాలకు, అలాగే కార్యక్రమ విజయవంతానికి నాయకత్వం వహించిన జాయింట్ కలెక్టర్ సూరజ్ ధనుంజయ్‌కు కలెక్టర్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.మహానంది క్షేత్రంలో నిర్వహించిన ఈ యోగా కార్యక్రమం పాల్గొన్న వారిలో ఆరోగ్య చైతన్యాన్ని పెంపొందించడంతో పాటు యోగాపై మరింత ఆసక్తిని కలిగించిందని కలెక్టర్ పేర్కొన్నారు.

# ఎన్డీఏ ప్రభుత్వంలో సీట్ చోరీ జరుగుతుంది

**ఓటు చోరీ నుండి సీటు చోరీ**

**జెన్ జీ యువతకు కాంగ్రెస్ పార్టీలోకి స్వాగతం**

**నీట్ లీకు, సీబీఎస్‌ఈ స్కాం, నిరుద్యోగం తో దేశంలోని యువతలో ఆందోళన**

**యువత కోసం, జిల్లా అభివృద్ధి కోసం జిల్లా కాంగ్రెస్ కమిటీ ప్రత్యక్ష పోరాటం**

**కర్నూల్ డిసిసి అధ్యక్షులు అడ్వకేట్ క్రాంతి నాయుడు బోయ**



కందనవోలు కర్నూలు నేటి ఎన్డీఏ బిజెపి ప్రభుత్వంలో సీట్ చోరీ జరుగుతుందని జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు న్యాయవాది క్రాంతి నాయుడు బోయ అభిప్రాయపడ్డారు. శుక్రవారం జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో క్రాంతి నాయుడు మాట్లాడుతూ ప్రస్తుతం దేశంలో ఓట్ చోరీ, సర్కార్ చోరీ, ఇప్పుడు సీట్ చోరీ, జరగడం జరిగింది అని అన్నారు. మధ్యప్రదేశ్లో మీనాక్షి నటరాజన్ సబ్మిట్ చేసినటువంటి అప్లికేషన్ ను రిజెక్ట్ చేశారు. దీన్ని కాంగ్రెస్ పార్టీ తీవ్రంగా ఖండిస్తుంది. దీన్ని మేము సుప్రీంకోర్టులో కూడా చాలెంజ్ చేయడం జరిగింది. జిల్లా కాంగ్రెస్ కమిటీ ద్వారా దీన్ని మేము తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాం. దేశంలో ఇప్పటికి చూస్తూనే ఉన్నాం నీట్ పేపర్ లీకేజ్ కావచ్చు ఈరోజు కాంగ్రెస్ పార్టీ జెంజీ పార్టీ వాళ్ళందరినీ కూడా ఆహ్వానించడం జరిగింది. మీరు ఎక్కడికో వెళ్లి మిస్సయిడ్ అవ్వాల్సిన అవసరం లేదు. కాంగ్రెస్ పార్టీ తరుపున మీరు పోరాటం చేయండి. మనమందరం కూడా కలిసి పోరాటం చేద్దాం దేశంలో ఎక్కడ చూసినా కూడా నిరుద్యోగం డీజిల్, పెట్రోల్ ధరలు పెంచడం, గ్యాస్ సరిగ్గా అందుబాటులో ఉండకపోవడం ప్రతి ఒక్కరు కూడా పరివారన పరిరక్షణమంటున్నారు గానీ ఎవరు కూడా సహకరించట్లేదు మొన్న టీజీ భరత్ గడియారం హాస్పిటల్ దగ్గర ఉన్న చెట్టును కొట్టివేసి ఆ స్థలంలో ట్రాన్స్ఫార్మర్ కట్టాలి అని చెప్పేసి నడిరోడ్డు మీద పెట్టారు దీనితో అక్కడున్నటువంటి వ్యాపారస్తులు హాస్పిటల్ సిబ్బంది చుట్టుపక్కల వాళ్ళ చెట్టు నీడకి ఉండేవాళ్ళు ఇప్పుడు ఆ చెట్టుకొట్టి వేయడంతో చాలా బాధపడుతున్నారు. కొత్త పెన్షన్ ఇస్తామన్న ప్రభుత్వం కొత్త పెన్షన్ ఇవ్వట్లేదు. రాష్ట్రంలో ఉద్యోగాల పరిస్థితిలోనే స్కాములు జరుగుతున్నాయి. అంటే ఇంకా మనకు ఎక్కడ చూసినా స్కాములు కనిపిస్తున్నాయి. అప్పుడు సామాన్యుల పరిస్థితి ఏంటి అని నేను ప్రశ్నిస్తున్నాను. మన ఆంధ్ర రాష్ట్రంలో అత్యంత వెనుకబడిన జిల్లా ఏది అంటే కర్నూలు జిల్లా అని నేను చెప్తున్నాను. కర్నూలు జిల్లాలో పెట్టుబడులు తీసుకురాండి తీసుకురండి అని చెప్పేసి మేము చెప్తా ఉంటే ఇంతవరకు దానిమీద ఎటువంటి యాక్షన్ తీసుకోలేదు పట్టించుకోలేదు. గుండ్రేవుల ప్రాజెక్టు కావచ్చు వర్షాలు సరిగా పడక అదే ప్రాజెక్టు నిర్మాణం పూర్తయితే మనకి మన జిల్లాకి అది ఉపయోగపడేది అని క్రాంతి నాయుడు గారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఐఎన్టీయూసీ జిల్లా అధ్యక్షులు బి బతుకన్న, ఎస్సీ సెల్ జిల్లా చైర్మన్ యన్ సి బజారన్న, ఓబీసీ సెల్ జిల్లా చైర్మన్ డివి సాంబశివుడు, మైనార్టీ సెల్ జిల్లా చైర్మన్ షేక్ ఖాజా హుస్సేన్, ఓబీసీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లికార్జున యాదవ్, డిసిసి మాజీ కార్యదర్శులు బి సుబ్రహ్మణ్యం, వెల్దుర్తి శేషయ్య, కాంగ్రెస్ నాయకులు లోక రామయ్య ఐ ఎన్ టి యు సి మద్దిలేటి మొదలగువారు పాల్గొన్నారు.

# కడప ఎమ్మెల్యే సీఎం రిలీఫ్ ఫండ్ పంపిణీ.....




కడప కందనవోలు క్యాంప్ కార్యాలయంలో సీఎంఆర్ ఎఫ్ చెక్కుల పంపిణీ.. 45 మంది లబ్ధిదారులకు దాదాపు రూ. 22 లక్షల ఆర్థిక సాయం అందించిన ఎమ్మెల్యేమాధవి కడప నియోజకవర్గ ప్రజల ఆరోగ్య భద్రతకు కూటమి ప్రభుత్వం అండగా నిలుస్తోంది. ఇందులో భాగంగా కడప క్యాంప్ కార్యాలయంలో గౌరవ ప్రభుత్వ విప్, కడప శాసనసభ్యులు శ్రీమతి రెడ్డెప్పగారి మాధవి సీఎంఆర్ఎఫ్ చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేశారు.వివిధ ఆరోగ్య సమస్యలతో బాధపడుతూ వైద్య ఖర్చుల నిమిత్తం దరఖాస్తు చేసుకున్న 45 మంది బాధితులకు, దాదాపు అక్షరాలా రూ. 22 లక్షల విలువైన సహాయక చెక్కులను ఎమ్మెల్యే స్వయంగా అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే గారు మాట్లాడుతూ.. ఆపదలో ఉన్న పేద ప్రజలను ఆదుకోవడంలో సీఎంఆర్ఎఫ్ ఎంతో తోడ్పడుతుందని, అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సహాయం అందేలా చూస్తామని తెలియజేశారు. ఈ చెక్కులు అందుకున్న బాధితులు, తమకు అండగా నిలిచిన ప్రభుత్వానికి మరియు ఎమ్మెల్యే కి కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కడప నగర టిడిపి అధ్యక్షులు మన్సూర్ అలీ ఖాన్ .మనోజ్ కుమార్ రెడ్డిస్థానిక నాయకులు, కార్యకర్తలు మరియు లబ్ధిదారులు పాల్గొన్నారు

## అంగరంగ వైభవంగా మనబడి మన పండుగ



కందనవోలు,చిత్తూరు జిల్లా ప్రతినిధి :- పులిచెర్లమండలం పులిచెర్లలో శుక్రవారం పాఠశాలల పున ప్రారంభం సందర్భంగా పునః ప్రారంభం సందర్భంగా ఎంఈఓ లు సిద్ధరామయ్య, తాతయ్య ఆధ్వర్యంలో మనబడి మన పండుగ కార్యక్రమం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఉదయం ప్రభుత్వ పాఠశాలలో ప్రవేశం పొందిన విద్యార్థుల ఇళ్ల వద్దకు వెళ్లి సంప్రదాయ బద్ధంగా మా బడికి రండి అంటూ ఆహ్వానించారు. అనంతరం సత్యనారాయణ స్వామి ఆలయంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పూజలు చేశారు. హెచ్ఎం రేవతి, పాఠశాల పరిసరాలను అందంగా తీర్చిదిద్ది మామిడి తోరణాలు , పూల తోరణాలతో ఆకర్షణీయంగా అలంకరించారు. అనంతరం విద్యార్థులకు ప్రభుత్వం అందజేసిన పాఠ్యపుస్తకాలు, నోటు పుస్తకాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ రాణి,ఎస్ఎంసి చైర్మన్ సాదిక్,ఉపాధ్యాయులు పాల్గొన్నారు

## సమర్థవంతమైన పన్నుల విధానంతో పంచాయతీలకు ఆదాయం. డిప్యూటీ ఎంపీడీవో మధుసూదన్ రెడ్డి



కందనవోలు,చిత్తూరు జిల్లా ప్రతినిధి :-సమర్థవంతమైన పన్నులవిధానంతోపంచాయతీలకు ఆదాయం సమకూరుతుందని రొంపిచెర్ల డిప్యూటీ ఎంపీడీవో మధుసూదన్ రెడ్డి అన్నారు. పులిచెర్ల మండలం కల్లూరు లో శుక్రవారం పరిశ్రమలు, ప్రైవేటు పాఠశాలలు,రైస్ మిల్లులు,గోడౌన్లు వద్ద పన్నుల విధానం కోసం సర్వే చేపట్టారు. ఈ కార్యక్రమంలో పులిచెర్ల డిప్యూటీ ఎంపీడీవో హరికుమార్ , పంచాయతీ అభివృద్ధి అధికారులు రమణయ్య,శివ కేశవ, సహాయకులు మధు,తదితరులు పాల్గొన్నారు.

# అత్యంత పారదర్శకంగా, నిస్పాక్షకంగా అర్హులైన ప్రతి భారతీయ పౌరుడికి ఓటు హక్కుకల్పించేలా అధికారులు పనిచేయాలని... -జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్...





కందనవోలు,చిత్తూరు జిల్లా ప్రతినిధి :-ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ ( స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ) కార్యక్రమాన్ని పూర్తిగా పారదర్శకంగా, ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ అధికారులను ఆదేశించారు.సర్ కార్యక్రమంలో భాగంగా ఓటర్ల మ్యాపింగ్, డోర్ టు డోర్ వెరిఫికేషన్ ప్రక్రియలపై శుక్రవారం ఉదయం చిత్తూరు జడ్పీ సమావేశ మందిరంలో చిత్తూరు, పూతలపట్టు, జీడీ నెల్లూరు నియోజకవర్గాలతో పాటు పులిచెర్ల, రొంపిచెర్ల మండలాల బూత్ లెవల్ అధికారులకు (బీఎల్వోలు) ప్రత్యేక శిక్షణ కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (సర్) క్షేత్రస్థాయి సర్వేపై రాజకీయ పార్టీలు ప్రత్యేక దృష్టి సారిస్తున్న నేపథ్యంలో బీఎల్వోలు పూర్తి నిష్పక్షపాతంగా, పారదర్శకంగా విధులు నిర్వహించాలని సూచించారు. 2025 ఓటర్ల జాబితాలను 2002 ఓటర్ల జాబితాతో మ్యాపింగ్ చేయాలని, వలస వచ్చినవారు మరియు తాత్కాలిక నివాసంలో ఉన్న వారి వివరాలను వారి స్వస్థల ఓటర్ల జాబితాలోని తండ్రి, తాతల పేర్లతో సరిపోల్చి పరిశీలించాలని తెలిపారు.మృతి చెందిన వారి ఓట్లు, డూప్లికేట్ ఓట్లు, శాశ్వతంగా వలస వెళ్లిన వారి ఓట్లను గుర్తించి తగిన ఆధారాలు, పత్రాలతో నివేదికలు సమర్పించాలని ఆదేశించారు. జూన్ 15 నుంచి జూలై 15 వరకు నిర్వహించే డోర్ టు డోర్ వెరిఫికేషన్ కార్యక్రమాన్ని పకడ్బందీగా చేపట్టాలని చెప్పారు.ఓటర్ల వివరాలతో కూడిన దరఖాస్తులను సంబంధిత ఓటర్లకు అందించి, వివరాలను పరిశీలించి కలర్ ఫోటోతో పాటు సంతకాలు తీసుకోవాలని సూచించారు. సరిపోలని వివరాలను మాస్టర్ డేటాతో తనిఖీ చేసి, ఎన్నికల డేటా బృందంతో సమన్వయం చేసుకోవాలని తెలిపారు.క్షేత్రస్థాయి సర్వే, మ్యాపింగ్, డిలీషన్ అంశాలపై ఏవైనా సందేహాలు ఉంటే ఎన్నికల డీటీ, ఏఈఆర్వో, ఈఆర్వోలను సంప్రదించి నివృత్తి చేసుకోవాలని సూచించారు. సర్ ప్రక్రియలో ఎలాంటి నిర్లక్ష్యానికి తావులేదని, ఎన్నికల కమిషన్ మార్గదర్శకాల మేరకు పూర్తి పారదర్శకతతో కార్యక్రమాన్ని విజయవంతంగా పూర్తి చేయాలని కలెక్టర్ పేర్కొన్నారు.ఈ సమావేశంలో డీఆర్ఓ కె. మోహన్ కుమార్, చిత్తూరు ఆర్డీవో శ్రీనివాసులు, ఎన్నికల అధికారులు పాల్గొన్నారు.

# యోగాను ప్రతి ఒక్కరి దినచర్యలో భాగం కావాలి.. -జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ .. -శారీరక, మానసిక ఆరోగ్యం కోసం యోగా తప్పనిసరి -జాయింట్ కలెక్టర్ ఆదర్శ రాజేంద్రన్..







కందనవోలు,చిత్తూరు జిల్లా ప్రతినిధి :-యోగా జీవితంలో ప్రతి ఒక్కరి దినచర్యలో భాగం కావాలని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్తెలిపారు.శుక్రవారం జిల్లా టూరిజం శాఖ ఆధ్వర్యంలో 12 వ అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని యోగాంధ్ర కార్యక్రమం కాణిపాక వరసిద్ధి వినాయక స్వామి ఆలయ ఆవరణలో నిర్వహించడం జరిగింది. జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ ముఖ్య అతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి 12 వ అంతర్జాతీయ యోగా కార్యక్రమం నిర్వహించారు.అనంతరం యోగా శిక్షకులు జి.శ్రీనివాసులు నాయుడు ఆధ్వర్యంలో దాదాపు ఒక గంట పాటు నిర్వహించిన యోగా కార్యక్రమంలో అందరూ యోగాసనాలు వేయడం జరిగింది. అనంతరం ఓం సర్వే భంవతు సుఖినః సర్వే సంతు నిరామయా సర్వే భద్రాణి పశ్యనీతు మా ఖశ్చిత్ దుఃఖ భాగ్భవేత్ ఓం శాంతి శాంతి శాంతిః అనే యోగా మంత్రంతో కార్యక్రమాన్ని ముగించారు.అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ యోగాను కేవలం ఒక కార్యక్రమంగా కాకుండా జీవితాంతం ఆచరించే ఆరోగ్యకరమైన జీవన విధానంగా ప్రతి ఒక్కరూ స్వీకరించాలని జిల్లా కలెక్టర్ తెలిపారు. యోగా సాధన ద్వారా శారీరక ఆరోగ్యంతో పాటు మానసిక ప్రశాంతత ఏకాగ్రత ఆత్మవిశ్వాసం పెంపొందుతాయన్నారు. ప్రస్తుత వేగవంతమైన జీవనశైలిలో ప్రతి ఒక్కరూ రోజువారి జీవితంలో కొంత సమయాన్ని యోగా కోసం కేటాయించాలన్నారు. అప్పుడే మన ఆరోగ్యాన్ని మనం కాపాడుకోగలమని తెలిపారు. ఇప్పుడు ఉన్న అనేక రోగాలు రాకుండా ముందుగానే తగ్గించుకునేందుకు యోగాను అలవాటు చేసుకోవడం ద్వారా ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణానికి తోడ్పడుతుందన్నారు.యోగా, నడక, సరైన ఆహార నియమాలు పాటిస్తే ఆరోగ్యంగా ఉండవచ్చని పేర్కొన్నారు.రోజువారీ జీవితంలో ఒత్తిడులు ఉన్నప్పటికీ ఆరోగ్యం కోసం యోగాను అలవాటు చేసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. జూన్ 7 నుంచి జూన్ 21 వరకు రాష్ట్ర వ్యాప్తంగా చిత్తూరు జిల్లాలో ప్రతి గ్రామంలో ప్రతి మండలంలో యోగా ట్రైనర్ మరియు మాస్టర్లచే యోగ నిర్వహించడం జరుగుతున్నదన్నారు.ఈ కార్యక్రమంలో డి ఆర్ ఓ కె.మోహన్ కుమార్, కాణిపాకం ఆలయ ఈవో పెంచల కిషోర్, చైర్మన్ మణి నాయుడు, ఆర్డీవో శ్రీనివాసులు, కాణిపాకం ఎస్ఐ నరసింహులు, ఆయుష్ నోడల్ ఆఫీసర్ గోవిందప్ప, టూరిజం ఆఫీసర్ నరేంద్రబాబు, టూరిజం మేనేజర్ గౌరీ, ఐరాల ఎమ్మార్వో, ఎంపీడీవో, ఎం ఈ ఓ, ఉపాధ్యాయులు, యోగ మాస్టర్లు, వైద్య ఆరోగ్య శాఖాధికారులు, ఆశా వర్కర్లు, విద్యార్థినీ విద్యార్థులు సీనియర్ సిటిజన్ లతో కలసి పాల్గొన్నారు

## విజయోత్సవ సభకు భారీగా బయలుదేరిన చిత్తూరు కూటమి నాయకులు....



కందనవోలు,చిత్తూరు జిల్లా ప్రతినిధి :-కూటమి ప్రభుత్వం రెండేళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా తిరుపతి దామినేడులో నిర్వహిస్తున్న విజయోత్సవ సభకు చిత్తూరు నియోజకవర్గ తెదేపా నేతలు తరలివెళ్లారు. గురువారం ఉదయం చిత్తూరు ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ ఆధ్వర్యంలో.. బీవీ రెడ్డి కాలనీలో స్వగృహం నుండి భారీగా తెలుగుదేశం నాయకులు, కార్యకర్తలు బయలుదేరారు. నియోజకవర్గ నుంచి సుమారు 150 వాహనాల్లో విజయోత్సవ భారీ బహిరంగ సభకు తరలి వెళ్లారు

## పుంగనూరుకు పెద్ద సంఖ్యలో తరలిన వైసీపీ శ్రేణులు



కందనవోలు చిత్తూరు జిల్లా ప్రతినిధి:- అన్నమయ్య జిల్లా పుంగనూరులో మాజీ మంత్రి ఎమ్మెల్యే పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ఆధ్వర్యంలో జరిగిన వెన్నుపోటుకు రెండేళ్ల కార్యక్రమానికి పులిచెర్ల మండలం నుంచి వైసీపీ నాయకులు కార్యకర్తలు,పెద్ద సంఖ్యలో తరలి వెళ్లారు. ఈ కార్యక్రమంలో పులిచెర్ల మండలం వైసిపి అధ్యక్షులు నాదముని రెడ్డి,ఎంపీపీ సురేందర్ నాథ్ రెడ్డి,గ్రామ,మండల జిల్లా స్థాయి,నాయకులు పాల్గొన్నారు

## పులివెందుల లో గర్జించిన వైఎస్ఆర్సిపి పార్టీ. వెన్నుపోటుకు ర్యాలీకి తరలివచ్చిన వైఎస్ఆర్సిపి శ్రేణులు



పులివెందుల కందనవోలు జూన్ 12 ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు పూర్తిఅవుతున్న పేద ప్రజలకు సంక్షేమ పథకాల అందక ఇబ్బందులు పడుతున్నారు ఈ నేపథ్యంలో వైఎస్ ఆర్ సి పి పార్టీ అధ్యక్షుడు మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు కడప ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి ఆధ్వర్యంలో వెన్నుపోటుకు రెండేళ్లు అనే పేరుతో శుక్రవారం నిర్వహించిన ర్యాలీకి పులివెందుల ప్రాంతంలోని వైఎస్ఆర్సిపి శ్రేణులు నాయకులు కార్యకర్తలు, పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. సందర్భంగా పులివెందుల నియోజకవర్గంలోని తొండూరు మండలం తేలూరు గ్రామానికి చెందిన వైఎస్ఆర్సిపి నాయకుడు బి వి ఎస్ ఆర్ ట్రాన్స్పోర్ట్ అధినేత బివి సుబ్బారెడ్డి ఆధ్వర్యంలో వెన్నుపోటుకు రెండేళ్లు కార్యక్రమానికి భారీగా తరలివచ్చారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు పూర్తి అయినప్పటికీ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో కూటమి సర్కార్ విఫలమైందన్నారు. కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# దివ్యాంగ పిల్లలకు రూ.40 లక్షల విలువైన ఉపకరణాల పంపిణీ... -సమగ్ర శిక్ష అదనపు ప్రాజెక్టు కోఆర్డినేటర్ వై. వెంకటరమణ..ఆర్టిఫిషియల్ లింబ్స్ మాన్యుఫ్యాక్చరింగ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో కార్యక్రమం.

కందనవోలు,చిత్తూరు జిల్లా ప్రతినిధి:- ప్రత్యేక అవసరాలు కలిగిన విద్యార్థుల అభివృద్ధి, విద్యా ప్రగతి మరియు స్వావలంబనకు దోహదపడేలా సమగ్ర శిక్ష ఆధ్వర్యంలో నిర్వహించిన ఉపకరణాల పంపిణీ కార్యక్రమంలో రూ.40 లక్షల విలువైన సహాయక ఉపకరణాలను ఆర్టిఫిషియల్ లింబ్స్ మాన్యుఫ్యాక్చరింగ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియాద్వారా పంపిణీ చేసినట్లు సమగ్ర శిక్ష అదనపు ప్రాజెక్టు కోఆర్డినేటర్ వై. వెంకటరమణ తెలిపారు.శుక్రవారం స్థానిక పి వి కె ఎన్ డిగ్రీ కళాశాల సమీపంలోని జ్యోతిరావు పూలే భవన్లో సమగ్ర శిక్ష వారి ఆధ్వర్యంలో సమగ్ర శిక్ష అదనపు కోఆర్డినేటర్ వై వెంకటరమణ, జిల్లా విద్యాశాఖ అధికారి వెంకటేశ్వర్లు, జిల్లా రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ తేజ మూర్తి, ఐఇఆర్పి కో ఆర్డినేటర్ మధు,ఆర్టిఫిషియల్ లింబ్స్ మాన్యుఫ్యాక్చరింగ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా సంస్థ సభ్యురాలు సోనియా లతో కలిసి దివ్యాంగులకు ఉపకరణాల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సమగ్ర శిక్ష అధనపు ప్రాజెక్టు కోఆర్డినేటర్ మాట్లాడుతూ, జిల్లాలోని 31 భవిత కేంద్రాల సముదాయాల్లో సుమారు 667 మంది ప్రత్యేక అవసరాలు కలిగిన విద్యార్థులు ఉన్నారని చెప్పారు. 2025 సెప్టెంబరు నెలలో జిల్లాలోని ఏడు నియోజకవర్గాల్లో నిర్వహించిన ప్రత్యేక అంచనా ద్వారా 463 మంది విద్యార్థులకు అవసరమైన ఉపకరణాలను గుర్తించడం జరిగిందన్నారు.ఈ ఉపకరణాల తయారీ, సరఫరాలో భాగస్వామ్య సంస్థ అయిన అలిమ్కో సంస్థకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. దేశవ్యాప్తంగా దివ్యాంగుల అవసరాలకు అనుగుణంగా ఉపకరణాలను తయారు చేసి అందిస్తున్న ఈ సంస్థ సేవలు ప్రశంసనీయమని పేర్కొన్నారు.దివ్యాంగుల సంక్షేమం కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనేక సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్నాయని, వాటిలో భాగంగానే ఈ ఉపకరణాల పంపిణీ కార్యక్రమం నిర్వహించబడుతోందన్నారు. సమాజంలో ప్రత్యేక అవసరాలు కలిగిన పిల్లలు కూడా ఇతర పిల్లలతో సమాన అవకాశాలు పొందేలా ప్రభుత్వం కృషి చేస్తోందని చెప్పారు.ఈ కార్యక్రమంలో మొత్తం 564 ఉపకరణాలను పంపిణీ చేయనున్నట్లు వెల్లడించారు. వాటిలో 30 వీల్‌చైర్లు, 10 ట్రైసైకిళ్లు, 268 టీచింగ్ అండ్ లెర్నింగ్ మెటీరియల్ (ఒఒఓ) కిట్లు, 59 వాకర్లు, 70 హియరింగ్ ఎయిడ్స్, 12 క్రచ్‌లు, 22 సెరెబ్రల్ పాల్సీ వీల్‌చైర్లు, 2 బ్రెయిల్ కిట్లు తదితర ఉపకరణాలు ఉన్నాయని వివరించారు.ప్రత్యేక అవసరాలు కలిగిన పిల్లల సంరక్షణ, అభివృద్ధి కోసం నిరంతరం శ్రమిస్తున్న తల్లిదండ్రులు, ఐఈఆర్పీలు ఉపాధ్యాయులను ఆయన అభినందించారు. పిల్లల భవిష్యత్తు కోసం వారు అందిస్తున్న సేవ గొప్పదని కొనియాడారు.రెడ్ క్రాస్ సంస్థ జిల్లా అధ్యక్షులు మాట్లాడుతూ దివ్యాంగ పిల్లలు మానసికంగా చాలా బలమైన వారని వారికి కొంత తోడ్పాటు అందిస్తే వారు వారి జీవితంలో ఉన్నత స్థాయికి చేరుకోవడానికి సహకరించిన వారమవుతామని తెలియజేశారు.డీఈవో మాట్లాడుతూ దివ్యాంగ పిల్లలకు ఉపకరణాలను ఉపకరణాలు అందించే కార్యక్రమంలో పాల్గొనడం అదృష్టంగా భావిస్తున్నట్లు తెలియజేశారు.సమగ్ర శిక్ష కోఆర్డినేటర్ జె మధు మాట్లాడుతూ ప్రభుత్వం వారు దివ్యాంగ పిల్లలకు ఉపకరణాలు అందించడం సంతోషదాయకమని అలాగే పారా ఒలంపిక్ క్రీడలు దివ్యాంగ పిల్లలకు నిర్వహించడం మరియు దివ్యాంగ పిల్లలతో ఎవరెస్టు శిఖరాన్ని అధిరోహిరోహింపజేసి గిన్నిస్ రికార్డు సాధించడం హర్షనీయమని కొనియాడారు .రాష్ట్రం లోని మొత్తం దివ్యాంగ పిల్లలు అందరూ కలిసి యోగాసనాలు చేయడం అభినందనీయమని కొనియాడారు. దివ్యాంగ పిల్లలకు నిర్వహించే ప్రతి కార్యక్రమానికి కలెక్టర్ మరియు ఏపీసి గారు ఎంతో సహాయ సహకారాలు అందిస్తారని వారికి కృతజ్ఞతలు తెలియజేశారు



.ఈకార్యక్రమానికిఆర్టిఫిషియల్ లింబ్స్ మాన్యుఫ్యాక్చరింగ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియాసంస్థ నుండి సూర్యకుమార్, అమర్ కుమార్, పెద్ద సంఖ్యలో తల్లిదండ్రులు, విద్యార్థులు, ఐఈఆర్పీలు పాల్గొన్నారు.

# సంపాదకీయం

## ప్రమాదకరంగా మారుతున్న ఫెర్టిలిటీ రేటు

ఇటీవల ప్రపంచ కుబేరుడు ఎలాన్ మస్క్ భారత్‌పై మరోసారి దృష్టి సారించారు. భారత్‌లో జనన రేటు రీప్లేస్‌మెంట్ లెవల్ కంటే తగ్గిపోయింది. చదువుకున్న, అత్యంత విద్యావంతులైన వర్గాల్లో ఇది చాలా సంవత్సరాలుగా జరుగుతోంది అని హెచ్చరించారు. 2024లో విడుదలైన లేటెస్ట్ సాంపుల్ రిజిస్ట్రేషన్ సిస్టమ్ (ఎస్ఆర్ఎస్) నివేదిక ప్రకారం భారతదేశ టోటల్ ఫర్టిలిటీ రేటు (టీఎఫ్ఆర్) 1.9కి పడిపోయింది. ఇది జనాభా స్థిరత్వానికి అవసరమైన 2.1 కంటే స్పష్టంగా తక్కువ.నాలుగైదు దశాబ్దాల క్రితం జనాభా గణనీయంగా పెరిగింది. "జనాభా బాంబు" అని ప్రపంచం భయపడిన భారత్ ఇప్పుడు జనాభా తగ్గుదల వైపు వేగంగా పయనిస్తోంది. ఇది మన సమాజం, ఆర్థిక వ్యవస్థ, భవిష్యత్ రూపురేఖలను పూర్తిగా మార్చగల ఒక మహత్తరమైన మలుపు. 1950?60లలో భారత్ ఫర్టిలిటీ రేటు 5.5 నుంచి 6 వరకు ఉండేది. అధిక మరణాల రేటు, వైద్య సదుపాయాల కొరత, వ్యవసాయ ఆధారిత జీవనం, ఉమ్మడి కుటుంబాలు, కుమారుడు సంతానం కోసం అనవసరమైన గర్భాలు ఇవన్నీ పెద్ద కుటుంబాలకు దోహదపడ్డాయి. పిల్లలు కుటుంబానికి శ్రమ బలం మాత్రమే కాకుండా, వృద్ధాప్యంలో భరోసా అని భావించారు. కానీ 1990ల నుంచి సమాజం వేగంగా మారింది. మహిళల విద్య, ఉద్యోగ అవకాశాలు, నగరీకరణ, పిల్లల పెంపకం ఖర్చులు (చదువు, ఆరోగ్యం, హౌసింగ్) ఇవన్నీ చిన్న కుటుంబాల వైపు మనస్తత్వాన్ని మార్చాయి. "ఒక్కడు/ఒక్కతే చాలు" అన్న భావన సామాన్యమైంది. ఫలితంగా 2024లో టీఎఫ్ఆర్ 1.9కు పడిపోయింది.ఇక్కడే మనకు అసలు సవాలు కనిపిస్తుంది. దక్షిణాది మరియు పశ్చిమ రాష్ట్రాల్లో ఫర్టిలిటీ రేటు ఇప్పటికే చాలా తక్కువగా ఉంది (తమిళనాడు, కర్ణాటక, కేరళ, ఆంధ్రప్రదేశ్‌లు 1.4?1.7 మధ్య ఉండగా, ఢిల్లీ వంటి నగరాలు 1.2 వరకు పడిపోయాయి. అయితే బీహార్ (2.9), ఉత్తరప్రదేశ్, మధ్యప్రదేశ్, రాజస్థాన్, ఛత్తీస్‌గఢ్, ఝార్ఖండ్ వంటి ఆరు రాష్ట్రాలు మాత్రమే ఇంకా రీప్లేస్‌మెంట్ లెవల్‌పై ఉన్నాయి. ఈ ప్రాంతీయ అసమానత భవిష్యత్తులో రాజకీయ, ఆర్థిక, సామాజిక ఉద్రిక్తతలకు దారితీయవచ్చు.చైనా తన "ఒక్క పిల్లవాడు" విధానంతో యువ జనాభాను తగ్గించుకుంది. ఇప్పుడు అక్కడ వృద్ధుల సంఖ్య భారీగా పెరిగి, శ్రమ శక్తి తగ్గి, ఆర్థిక వ్యవస్థపై భారం పడుతోంది. జపాన్, దక్షిణ కొరియా, రష్యా వంటి దేశాలు ఇప్పటికే ఈ సంక్షోభాన్ని ఎదుర్కొంటున్నాయి. భారత్ కూడా అదే మార్గంలో నడుస్తుందని మస్క్ హెచ్చరిక. మన దేశంలో డెమోగ్రాఫిక్ డివిడెండ్ అన్న ఆశలు ఇక త్వరలో ముగియవచ్చు. పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య తగ్గడం, ఉద్యోగుల కొరత, పెన్షన్, ఆరోగ్య సంరక్షణ ఖర్చులు పెరగడం, ఒక తరం మరొక తరానికి సహాయం చేసే సామాజిక చక్రం దెబ్బతినడం ఇవన్నీ రాబోయే దశాబ్దాల్లో మన ముందు నిలబడతాయి. అయినా ఇది పూర్తి విపత్తు కాదు. ఈ తగ్గుదలను పూర్తిగా ప్రమాదంగా చూడకూడదు. ఇది మహిళల సాధికారత, విద్య, ఆర్థిక అభివృద్ధి, కుటుంబ నియంత్రణ అవగాహన వంటి సానుకూల మార్పుల ఫలితం. పిల్లల సంఖ్య తగ్గడం వల్ల ప్రతి పిల్లవాడికి మంచి పోషణ, విద్య, ఆరోగ్యం ఇవ్వడం సాధ్యపడుతోంది. గుణాత్మక జనాభా అన్న లక్ష్యం సాధ్యమవుతోంది.భారత్ ఇప్పుడు ఒక చారిత్రక మలుపు వద్ద నిలబడి ఉంది. జనాభా పెరుగుదల సమస్య నుంచి జనాభా తగ్గుదల సవాలు వైపు మారుతోంది. ఇది భయపడాల్సిన విషయం కాదు, కానీ నిర్లక్ష్యం చేయాల్సిన విషయం కూడా కాదు. సమయం ఉంది.ఫెర్టిలిటీ క్లినిక్‌ల సమాచారం ప్రకారం, ఎగ్ ఫ్రీజింగ్‌లో కీలకమైన 'ఎగ్ రిట్రీవల్ సైకిల్' ప్రక్రియకు క్లినిక్‌ను బట్టి రూ.1.2 లక్షల నుంచి రూ.3.2 లక్షల వరకు ఖర్చవుతోంది. అనంతరం అండాలను భద్రపరచడానికి ప్రతి ఏడాది రూ.10 వేల నుంచి రూ.20 వేల వరకు చెల్లించాల్సి వస్తోంది. ఖర్చు ఎక్కువైనా భవిష్యత్తులో తల్లితనాన్ని కోల్పోకూడదనే ఉద్దేశంతో మహిళలు ఈ ప్రక్రియను ఎంచుకుంటున్నారు.వైద్యుల సూచనల ప్రకారం, 25 నుంచి 32 ఏళ్ల మధ్యలో ఎగ్ ఫ్రీజింగ్ చేయించుకోవడం ఉత్తమమని చెబుతున్నారు. 35 ఏళ్లు దాటిన తర్వాత అండాల నాణ్యత, సంఖ్య రెండూ తగ్గే అవకాశముందని హెచ్చరిస్తున్నారు. హార్మోన్ ఇంజెక్షన్ల వల్ల కొందరిలో ఉబ్బరం, భావోద్వేగ మార్పులు, అరుదుగా అండాశయ హైపర్ స్టిమ్యులేషన్ సిండ్రోమ్ వంటి సమస్యలు రావచ్చని నిపుణులు పేర్కొంటున్నారు. అలాగే శస్త్రచికిత్స సమయంలో రక్తస్రావం, ఇన్ఫెక్షన్ల ముప్పు కూడా ఉంటుందని వెల్లడించారు.అయితే ఆధునిక విట్రిఫికేషన్ సాంకేతికత వల్ల అండాలను ఎక్కువకాలం నాణ్యత తగ్గకుండా భద్రపరచడం సాధ్యమవుతోందని వైద్యులు తెలిపారు. 25-32 ఏళ్ల మధ్య వయసులో నిల్వ చేసిన అండాలతో భవిష్యత్తులో గర్భధారణ విజయశాతం 60 నుంచి 80 శాతం వరకు ఉండొచ్చని పేర్కొన్నారు. మహిళల వయసు, అండాల నాణ్యత, శీతలీకరణ పద్ధతులు వంటి అంశాలపై ఈ విజయశాతం ఆధారపడి ఉంటుందని వివరించారు.క్యాన్సర్ వంటి వ్యాధులతో బాధపడే మహిళలు చికిత్స ప్రారంభానికి ముందే తమ అండాలను ఫ్రీజ్ చేయించుకుంటున్నారని నిపుణులు చెబుతున్నారు. ఎందుకంటే కీమోథెరపీ, రేడియేషన్ వంటి చికిత్సల వల్ల సంతానోత్పత్తి సామర్థ్యం దెబ్బతినే ప్రమాదం ఉంది. మరోవైపు ఉద్యోగాలు చేసే యువతులు పెళ్లికి ముందే ఫెర్టిలిటీ నిపుణులను సంప్రదించి అండాల నిల్వపై అవగాహన పెంచుకుంటుండటం ప్రస్తుతం నగరాల్లో కొత్త ధోరణిగా మారుతో సరైన విధానాలు, సమగ్ర ఆలోచన, సమతుల్య దృక్పథంతో ఈ మార్పును అవకాశంగా మలచుకోగలిగితే మన భవిష్యత్ తరాలు మన్నించే దేశంగా మారవచ్చు. లేకపోతే, చైనా, జపాన్ మాదిరిగా ఆలస్యంగా బాధపడే దేశంగా మిగిలిపోవచ్చు. సమయం మన చేతిలో ఉంది. ఆలోచనలు మార్చుకునే సమయం ఇదే.

## గ్రామీణ ప్రాంతాలలో పారిశుధ్యాన్ని మెరుగుపరిచి, ప్రజల ఆరోగ్యాన్ని కాపాడాలి.



తాడేపల్లి కందనవోలు జూన్ 12 ఎం.టి.ఎం.సి పరిధిలోని విలీన గ్రామీణ ప్రాంతాలలో పారిశుధ్యన్ని మెరుగుపరిచి, ప్రజల ఆరోగ్యాన్ని కాపాడాలని, సిపిఐఎం గుంటూరు జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బూరుగ వెంకటేశ్వరరావు డిమాండ్ చేశారు. ఎంటిఎంసి పరిధిలోని కుంచనపల్లి గ్రామంలో సిపిఎం తాడేపల్లి మండల కమిటీ విస్తృత సమావేశం సిపిఎం నాయకురాలు కొండపల్లి యశోద అధ్యక్షతన శుక్రవారం సిపిఎం నాయకులు అనిశెట్టి రంగారావు ఇంటి వద్ద జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన బూరుగ వెంకటేశ్వరరావు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏర్పడి రెండు సంవత్సరాలు పూర్తయి మూడవ సంవత్సరంలో అడుగుపెట్టిందన్నారు. మంగళగిరి నియోజకవర్గం ఎమ్మెల్యే లోకేష్ ఎన్నికలకు ముందు చేసిన యువ గళం పాదయాత్రలో స్థానిక ప్రజలకు అనేక హామీలు ఇచ్చారని ఆయన గుర్తు చేశారు. అర్హులైన పేదలందరికీ ఇల్లు, ఇళ్ల స్థలాలు తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ఇస్తామని చెప్పిన హామీలు ఏమయ్యాయి అని ఆయన ప్రశ్నించారు. మంగళగిరి నియోజకవర్గం నుండి మంత్రిగా ప్రాతినిధ్యం వహిస్తున్న లోకేష్ గ్రామీణ ప్రాంతాలలో పారిశుధ్యం పడకేసి, డ్రైన్లు పారుదల లేక ప్రజలు ఇబ్బందులు పడుతుంటే పారిశుధ్యన్ని మెరుగుపరచడంలో విఫలమయ్యారని ఆయన అన్నారు. కుంచనపల్లిలో అపార్ట్మెంట్స్ కల్చర్ వచ్చిన తర్వాత పారిశుధ్యం పూర్తిగా పడకేసిందన్నారు. మురుగునీరు రోడ్లపై తాండవిస్తూ, దుర్గంధం వెదజల్లుతున్న మున్సిపల్ అధికారులు పట్టించుకోవడంలేదని అన్నారు. కనీసం బ్లీచింగ్ చల్లలేని పరిస్థితిలో మున్సిపల్ అధికారులు ఉన్నారా? అని ఆయన విమర్శించారు. వర్షాకాలం ప్రారంభమైన నేపథ్యంలో అకాల భారీ వర్షాలు కురిసి కుంచనపల్లిలో సిసి రోడ్లన్నీ జలమయంగా మారుతున్నాయని, రోజుల తరబడి రోడ్లపైనే మురుగు పారుతోందన్నారు. తాత్కాలిక చర్యలుగా సెప్టిక్ ట్యాంకులతో మురుగు నీరును అధికారులు తోడుస్తున్నారే తప్ప పూర్తి స్థాయిలో సమస్య పరిష్కరించడం లేదని ఆయన ఎద్దేవా చేశారు. తక్షణమే సమస్య పరిష్కరించాలన్నారు. సిబ్బంది కొరతతో గ్రామీణ ప్రాంతాలలో చెత్త కుప్పలు ఎక్కడికక్కడే పేరుకు పోతున్నాయని అన్నారు. పారిశుధ్య కార్మికులను అవసరానికి తగ్గట్టుగా పెంచి, గ్రామీణ ప్రాంతాలలో చెత్త సమస్యను నివారించాలన్నారు. డ్రైనేజీ వ్యవస్థను పటిష్ట పరిచి మురుగు సమస్యను శాశ్వతంగా పరిష్కరించే దిశగా చర్యలు చేపట్టాలని సిపిఎం డిమాండ్ చేస్తుందన్నారు. అనంతరం సిపిఎం నాయకులతో కలిసి కుంచనపల్లి లో పల్లమైన సిసి రోడ్లు, డ్రైనేజీ పారుదలను ఆయన పరిశీలించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం తాడేపల్లి మండల కార్యదర్శి పల్లె కృష్ణ, సిపిఎం తాడేపల్లి మండల నాయకులు కాజా వెంకటేశ్వరరావు, నాగ పోగు విజయరాజు, నల్లపు కిషోర్ బాబు తదితరులు పాల్గొన్నారు.

## శరీరానికి బలం, మనసుకు ప్రశాంతత, జీవితానికి సమతుల్యత యోగతోనే సాధ్యం...

**యోగ వ్యాయామం కాదు సంపూర్ణ జీవన విధానం...**
**శ్వాసను నియంత్రించే యోగ జీవితం క్రమశిక్షణతో నడిపించే శక్తిని ఇస్తుంది...**
**యోగం ద్వారా ఒత్తిడి తగ్గి, ఆత్మవిశ్వాసం పెరుగుతుంది..**
**ప్రజా ఉద్యమంగా యోగాంధ్ర ప్రతి ఒక్కరి జీవితంలో యోగా భాగం కావాలి...**
**జిల్లా కలెక్టర్ డా. జి. లక్ష్మీశ.**





కందనవోలు ఎన్టీఆంశరీరానికి బలం, మనసుకు ప్రశాంతత, జీవితానికి సమతుల్యత యోగతోనే సాధ్యమవుతుందని యోగ కేవలం వ్యాయామం కాదని సంపూర్ణ జీవన విధానానికి మార్గమని శ్వాసను నియంత్రించి జీవితాన్ని క్రమశిక్షణతో నడిపించే శక్తి యోగ ద్వారానే వస్తుందని ఒత్తిడిని తగ్గించి ఆత్మావిస్వశాన్ని పెంచే యోగాను ప్రతి ఒక్కరూ దిన చర్యలతో ఒక భాగంగా చేసుకోవాలని జిల్లా కలెక్టర్ డా. జి. లక్ష్మీశ అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న "యోగాంధ్ర" కార్యక్రమంలో భాగంగా శుక్రవారం భవానిపురంలోని బెరం పార్కు నందు నిర్వహించిన యోగా శిక్షణ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పాల్గొన్ని యోగాసనాలు వేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ యోగ అనేది కేవలం వ్యాయామం మాత్రమే కాదని అది సంపూర్ణ జీవన విధానమని అన్నారు. శ్వాసను నియంత్రించే యోగ మనిషికి శారీరక మానసిక ఆరోగ్యాన్ని అందించడమే కాకుండా జీవితాన్ని క్రమశిక్షణతో నడిపించే శక్తిని ఇస్తుందని పేర్కొన్నారు. నేటి వేగవంతమైన జీవనశైలిలో ఒత్తిడి, ఆందోళనలు పెరుగుతున్న నేపథ్యంలో యోగ ఎంతో అవసరమని చెప్పారు. యోగ సాధన ద్వారా ఒత్తిడి తగ్గి, ఏకాగ్రత, ఆత్మవిశ్వాసం పెరుగుతాయని తెలిపారు. ప్రతిరోజూ కొంత సమయం యోగకు కేటాయించడం ద్వారా ఆరోగ్యకరమైన జీవనశైలిని అలవర్చుకోవాలన్నారు. ప్రతిరోజూ కేవలం 45 నిమిషాల సమయాన్ని కేటాయించి కామన్ యోగా ప్రోటోకాల్‌ను అనుసరిస్తే, ఆరోగ్య పరంగా అత్యున్నత స్థాయి యోగా సాధన ద్వారా లభించే ప్రయోజనాల్లో దాదాపు 60 నుంచి 70 శాతం ప్రయోజనాలు పొందవచ్చని కలెక్టర్ వివరించారు. జిల్లాలో ప్రజా ఉద్యమంగా చేపట్టిన యోగాంధ్ర కార్యక్రమానికి ప్రజల నుండి విశేష స్పందన లభిస్తోందన్నారు. ప్రతి ఒక్కరూ యోగాభ్యాసంలో భాగస్వాములు కావాలని ఆరోగ్యవంతమైన, ఆనందమమైన ఆంధ్రప్రదేశ్ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ తోడ్పడాలని అన్నారు. ఆరోగ్యవంతమైన పౌరులే రాష్ట్ర, దేశ అభివృద్ధికి బలమైన పునాది అని భావించి ప్రధానమంత్రి, ముఖ్యమంత్రి యోగాంధ్ర కార్యక్రమాన్ని అత్యంత ప్రతిష్టాత్మకంగా రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఆయుష్ జిల్లా నోడల్ ఆఫీసర్ డా. ప్రియదర్శిని, నగర పాలక సంస్థ అడిషనల్ కమిషనర్ చంద్రశేఖర్, జోనల్ కమిషనర్ షమ్మి, పొల్యూషన్ కంట్రోల్ బోర్డు ఇఇ పి. శ్రీనివాసం ావు, సెంట్ ఆన్స్ నర్సింగ్ కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు.

## చిలకలూరిపేట నకరికల్లు జాతీయ రహదారి నిర్మాణం వేగవంతం చేయండి : జిల్లా కలెక్టర్ కృతిక శుక్లా



కందనవోలు నరసరావు పేటజిల్లాలో చిలకలూరిపేట నకరికల్లు మధ్య నిర్మిస్తున్న జాతీయ రహదారి 167 ం పనులను వేగవంతం చేయాలని అధికారులను ,కాంట్రాక్టరును జిల్లా కలెక్టర్ కృతిక శుక్లా ఆదేశించారు. కలెక్టరేట్ లోని తన ఛాంబర్ లో జాతీయ రహదారులు 544అ, 167ం నిర్మాణ పనులపై సమీక్ష నిర్వహించారు.రోడ్డు విస్తీర్ణ పనులు ముందుగా ప్రారంభించి పూర్తి చే య్ా ల న్ా న్ో ం. నకరికల్లు-ఓడరేవు జాతీయ రహదారి 167ం నిర్మాణ కోసం భూసేకరణకు రైతులకు ఆమోదయోగ్యమైన ధరను నిర్ణయిస్తామన్నారు. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ నంజన సింహ తదితరులు పాల్గొన్నారు.

## ఆర్మ్డ్ రిజర్వ్ విభాగంలో రిజర్వ్ ఇన్స్పెక్టర్‌గా కె. రామకృష్ణ బాధ్యతలు స్వీకరం



గుంటూరు కందనవోలు జూన్ 12 గుంటూరు జిల్లా ఆర్మ్డ్ రిజర్వ్ (ఏఆర్) విభాగంలో రిజర్వ్ ఇన్స్పెక్టర్ (ఆర్ఐ)గా బాధ్యతలు స్వీకరించిన కె. రామకృష్ణ, జిల్లా పోలీస్ సూపరింటెండెంట్ వకుల్ జిందాల్ ఐపీఎస్ ని మర్యాద పూర్వకంగా కలిసి పూల మొక్కను అందజేశారు. 2013 బ్యాచ్‌కు చెందిన కె. రామకృష్ణ గతంలో గుంటూరు హోమ్ గార్డ్స్ విభాగం, బీడి టీమ్, ఆక్టోపస్ మంగళగిరి, అలాగే రిజర్వ్ సబ్ ఇన్స్పెక్టర్‌గా విధులు నిర్వహించారు. 2026 సంవత్సరంలో పదోన్నతి పొంది రిజర్వ్ ఇన్స్పెక్టర్‌గా నియమితులై శుక్రవారం గుంటూరులో రిపోర్ట్ చేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్, అదనపు ఎస్పీ (ఏఆర్) హనుమంత్, స్పెషల్ బ్రాంచ్ డీఎస్పీ అలహరి శ్రీనివాస్, డీఎస్పీ (ఏఆర్) కె. రామకృష్ణకి శుభాకాంక్షలు తెలియజేశారు.

## అర్జీలను గడువులోగా పరిష్కరించాలి: జిల్లా ఇన్‌చార్జి డీఆర్ఓ పోతురాజు





కందనవోలు పెడన ప్రజల నుంచి అందుతున్న ఫిర్యాదులను నిర్దేశిత గడువులోగా పరిష్కరించి, తదుపరి సమస్యలు తలెత్తకుండా చర్యలు తీసుకోవడం ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని జిల్లా ఇన్‌చార్జి డీఆర్ఓ పి. పోతురాజు తెలిపారు. ప్రత్యేక ప్రజా సమస్యల పరిష్కార వేదిక "మీకోసం" కార్యక్రమంలో భాగంగా శుక్రవారం పెడన మున్సిపల్ కమిషనర్ కార్యాలయంలో ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు.ఈ సందర్భంగా బందరు ఆర్డీవో కే. సాంబశివరావు, జెడ్పీ సీఈవో డాక్టర్ జే. అరుణ, డిప్యూటీ సీఈవో డాక్టర్ ఆనంద్ కుమార్‌తో కలిసి ప్రజల సమస్యలను తెలుసుకున్నారు. గత నాలుగు వారాలుగా నిర్వహిస్తున్న ప్రత్యేక గ్రీవెన్స్ కార్యక్రమంలో అందిన పిటిషన్లపై సంబంధిత శాఖలు చర్యలు చేపట్టాయని, ప్రస్తుతం అర్జీల సంఖ్య తగ్గడం సమస్యల పరిష్కారానికి నిదర్శనమని పేర్కొన్నారు.అందిన ప్రతి పిటిషన్‌ను పోర్టల్‌లో నమోదు చేసి గడువులోగా పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. అర్జీదారులకు సమస్యల పరిష్కార స్థితిని వివరించడంతో పాటు, పరిష్కారం సాధ్యం కాని సందర్భాల్లో కారణాలను స్పష్టంగా నమోదు చేయాలని సూచించారు.అర్జీల సంఖ్య తగ్గడం సానుకూల పరిణామం: జెడ్పీ సీఈవో అరుణజెడ్పీ సీఈవో డాక్టర్ జే. అరుణ మాట్లాడుతూ, గత నాలుగు వారాలుగా ప్రజల నుంచి స్వీకరించిన అర్జీలను వేగంగా పరిష్కరించడం వల్ల ప్రస్తుతం అర్జీల సంఖ్య గణనీయంగా తగ్గిందన్నారు. ప్రజల సమస్యలను స్థానికంగానే పరిష్కరించి మెరుగైన సేవలు అందించడమే ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని చెప్పారు.ప్రధానంగా అందిన ఫిర్యాదులుపెడన పట్టణంలోని 12, 13 వార్డుల్లో డ్రైనేజీ సమస్య కారణంగా సుమారు 70 కుటుంబాలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు స్థానికులు ఫిర్యాదు చేశారు. 11వ వార్డులోని ఎన్టీఆర్ కాలనీలో తక్కువ వోల్టేజ్ సమస్యకు శాశ్వత పరిష్కారంగా 3-ఫేజ్ విద్యుత్ సరఫరా ఏర్పాటు చేయాలని నివాసితులు కోరారు. రూ. 20 లక్షల వ్యయంతో నిర్మించిన కబేళాను వినియోగంలోకి తీసుకురావాలని, నిబంధనలు ఉల్లంఘిస్తూ ఇళ్ల వద్ద జంతువులను వధిస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. 16వ వార్డులోని చేపల మార్కెట్ వద్ద వ్యాపారుల కోసం షెడ్లు నిర్మించాలని వినతిపత్రం సమర్పించారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ కొండయ్య, డీఎంహెచ్‌వో డాక్టర్ యుగంధర్, ఆర్డబ్ల్యూఎస్ ఎస్ఈ సోమశేఖర్, డీఎల్‌పీఓ రజావుల్లా, తహసీల్దారులు, ఎంపీడీవోలు, మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు

# ప్రజల సమస్యలకు వేగవంతమైన పరిష్కారమే ప్రత్యేక గ్రీవెన్స్ లక్ష్యం....

**ప్రజల వద్దకే పాలన చేరాలనే సంకల్పంతో ప్రత్యేక గ్రీవెన్స్ నిర్వహిస్తున్నాం.... స్వీకరించిన ప్రతి ఫిర్యాదు సత్వర పరిష్కారానికి చర్యలు తీసుకుంటాం? ప్రజల సమస్యల పరిష్కారంలో పారదర్శకత, జవాబుదారీతనానికి ప్రత్యేక గ్రీవెన్స్ వేదిక...:జిల్లా కలెక్టర్ డా. జి. లక్ష్మీశ.**





కందనవోలు ఎన్టీఆర్ ప్రజల సమస్యలకు వేగవంతమైన పరిష్కారం అందించాలనే లక్ష్యంతో ప్రత్యేక గ్రీవెన్స్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నమని స్వీకరించిన ప్రతి ఫిర్యాదుకు సత్వర పరిష్కారం అందిచేందుకు చర్యలు తీసుకోవడంతో పాటు సమస్యల పరిష్కారంలో అధికారులు పారదర్శకత జవాబుదారీతనం పాటించి ప్రజలకు న్యాయం చేసేందుకు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ డా. జి. లక్ష్మీశ తెలిపారు. ప్రజల సమస్యలకు వేగవంతమైన పరిష్కారం చూపేందుకు నియోజకవర్గ స్థాయిలో నిర్వహిస్తున్న ప్రత్యేక గ్రీవెన్స్ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం తిరువూరు నియోజకవర్గంలోని విసన్నపేట డా. బిఆర్ అంబేద్కర్ గురుకులంలో నిర్వహించిన ప్రత్యేక గ్రీవెన్స్ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ డా. జి. లక్ష్మీశ, జాయింట్ కలెక్టర్ ఎస్. ఇలక్కియా, స్థానిక శాసనసభ్యులు కె. శ్రీనివాసరావు ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజల నుండి స్వకరించిన ప్రతి ఫిర్యాదుకు సత్వర పరిష్కారానికి చర్యలు తీసుకుంటున్నామన్నారు. ప్రజల సమస్యల పరిష్కారంలో పారదర్శకత, జవాబుదారీతనాన్ని పెంపొందించేందుకు ప్రత్యేక గ్రీవెన్స్ ఒక సమర్థవంతమైన వేదికగా నిలుస్తోందన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ పథకాలు, సేవలు అందేలా ఈ కార్యక్రమం దోహదపడుతుందని తెలిపారు. ప్రజల వినతులను సానుకూల దృక్పథంతో పరిశీలించి పరిష్కరించడం అధికారుల బాధ్యత అని స్పష్టం చేశారు. సమస్యల పరిష్కారంలో ఎలాంటి జాప్యం లేకుండా చర్యలు తీసుకోవాలని అధికారులకు స్పష్టమైన ఆదేశాలు ఇచ్చామన్నారు. ప్రత్యేక గ్రీవెన్స్ ద్వారా ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. ప్రజల సమస్యలను క్షేత్రస్థాయిలో తెలుసుకుని, శాశ్వత పరిష్కార మార్గాలు చూపేందుకు కార్యక్రమం దోహపడుతుందన్నారు. ప్రతి వినతి వెనుక ఒక కుటుంబం అవసరం, ఒక వ్యక్తి ఆశ ఉందనే భావనతో అధికారులు స్పందించాలని కలెక్టర్ సూచించారు. ప్రజల సంతృప్తే ప్రభుత్వ పనితీరుకు నిజమైన కొలమానమని అధికారులు గుర్తించాలన్నారు. సమస్యల పరిష్కారంలో ఆలస్యం లేకుండా సంబంధిత అధికారులు తక్షణమే చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ లక్ష్మీశ అధికారులను ఆదేశించారు. తిరువూరు నియోజకవర్గం పరిధిలోని తిరువూరు ఎ కొండూరు రెడ్డిగూడెం, విస్సన్న పేట మండలాలకు సంబంధించి ప్రజల నుండి మొత్తం 173 అర్జీలను స్వీకరించడం జరిగింది. వీటిలో గ్రామీణ పేదరిక నిర్మూలన సంఘం 94, రెవెన్యూ శాఖ 26, ఏపీ సామాజిక సంక్షేమ రెసిడెన్షియల్ విద్యాసంస్థల సంఘం (ంఖూచిఖీఇమో) 14, పంచాయతీ రాజ్ శాఖ 10, ఏపీసీపీడీసీఎల్ (విద్యుత్ శాఖ) 6, గృహ నిర్మాణ శాఖ 5, మహిళా అభివృద్ధి మరియు శిశు సంక్షేమ శాఖ 3, సర్వే సెటిల్మెంట్ మరియు భూ రికార్డుల శాఖ 3, పంచాయతీ రాజ్ ఇంజినీరింగ్ శాఖ 3, పోలీసు శాఖ2, రోడ్లు మరియు భవనాల శాఖ (ఖీడః) 2, సాంకేతిక విద్యా శాఖ 2 ఏపీ దివ్యాంగులు మరియు వృద్ధుల సహాయ సంస్థ , మద్యనిషేధం మరియు ఎక్సైజ్ శాఖ , పాఠశాల విద్యా శాఖ లకు సంబంధించి ఒక్కొక్క అర్జీ స్వీకరించడం జరిగిందని జిల్లా కలెక్టర్ డా. జి. లక్ష్మీశ తెలిపారు. కార్యక్రమంలో తిరువూరు ఆర్డివో ఎ. కుమార్, పిడిఆర్డిఏ శ్రీనివాసరావు, డిపివో పి. లావణ్య కుమారి, డిఈవో ఎల్. చంద్రకళ, అగ్రికల్చర్ డిఎంఎఫ్ విజయకుమారి, జిల్లా అటవీ అధికారి జి. సతీష్, డ్వామా ఏపీడి పార్థసారధి తిరువూరు, ఎ కొండూరు, రెడ్డిగూడెం, విసన్నపేట, మండల తహాశీల్దార్లు వివిధ శాఖకు చెందిన జిల్లా, మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలల్లో అదనపు తరగతి గదులు, టాయిలెట్ల నిర్మాణాలు పూర్తి చేయండి: జిల్లా కలెక్టర్ కృతిక శుక్లా



కందనవోలు నరసరావు పేటజిల్లాలోని ప్రభుత్వ పాఠశాలలకు మంజూరైన మొత్తం 484 అదనపు తరగతి గదులు, 55 టాయిలెట్ల నిర్మాణాలు నెలాఖరులోగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ కృతిక శుక్లా అధికారులను ఆదేశించారు. స్థానిక కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో ప్రభుత్వ పాఠశాలల్లో నిర్మాణాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. జిల్లాలోని 60 ప్రభుత్వ పాఠశాలల్లో 218 అదనపు తరగతి గదుల నిర్మాణాలు పూర్తి కావలసి ఉందన్నారు. ఇప్పటికే పూర్తయిన తరగతి గదులకు విద్యాశాఖ వద్ద అదనంగా ఉన్న ఫర్నీచర్ ను ప్రాధాన్యతా క్రమంలో పంపిణీ చేయాలన్నారు. వీటికి తోడు 23 టాయిలెట్ల నిర్మాణం పూర్తి చేయాల్సి ఉందన్నారు. ఏయే పాఠశాలలో నిర్మాణాలు ఏయే తేదీలోగా పూర్తి చేస్తారో టైమ్ లైన్ ఇవ్వాలని అధికారులను ఆదేశించారు. పూర్తయిన తరగతి గదులకు ఎప్పటికపుడు ప్రజాప్రతినిథులతో ప్రారంభోత్సవం చేయించాలన్నారు. ఈ కార్యక్రమంలో డీఈవో రామారావు, పంచాయతీ రాజ్, పబ్లిక్ హెల్త్ (మున్సిపల్), గ్రామీణ నీటి సరఫరా, సమగ్ర శిక్ష, ఏపీ ఈడబ్ల్యుఐడీసీ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# నేడే మంగళగిరిలోని ప్రసిద్ద శ్రీ లక్ష్మినరసింహా స్వామి దేవస్థానం వద్ద యోగా కార్యక్రమం



కందనవోలు గుంటూరుఅంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకల్లో భాగంగా నేడు శనివారం ఉదయం జిల్లాలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీ లక్ష్మి నరసింహ స్వామి దేవస్థానం వద్ద యోగా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ సి.యం.సాయికాంత్ వర్మ తెలిపారు.ఉదయం ఆరు గంటల నుండి కార్యక్రమం ప్రారంభమవుతుందని, ఈ కార్యక్రమంలో ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొవాలని పిలుపునిచ్చారు. యోగ గురించి పదే పదే చెప్పడం, ఆచరించడం ద్వారా మరింత మందికి ప్రయోజనం చేకూరుతుందన్నారు. యోగను ప్రతి ఒక్కరూ తమ దైనందిన జీవితంలో భాగంగా చేసుకోవాలని పిలుపునిచ్చారు. కావున ప్రజలందరూ ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ విజ్ఞప్తి చేశారు.

# వ్యవసాయాన్ని రైతుకు లాభసాటిగా చేయడమే శాస్త్రవేత్తల లక్ష్యం కావాలి

**ఆహారపరంగా దేశానికే ధైర్యాన్నిచ్చిన ఆచార్య ఎన్ జి రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం రైతుల ఉత్పత్తులకు వాల్యూ ఎడిషన్ జోడించేందుకు కృషి చేయాలి:జిల్లా కలెక్టర్ సి.యం.సాయికాంత్ వర్మ**





×కందనవోలు గుంటూరుఆధునిక సాంకేతికత ఆలంబనగా రైతుకు వ్యవసాయాన్ని లాభసాటిగా చేకూర్చే విషయమై శాస్త్రవేత్తలు విస్తృత పరిశోధనలు సాగించాలని జిల్లా కలెక్టర్ సి.యం.సాయికాంత్ వర్మ కోరారు.ఆచార్య ఎన్ జి రంగా వ్యవసాయ విశ్వ విద్యాలయం 63 వ వ్యవస్థాపక దినోత్సవం సందర్భంగా శుక్రవారం లాం లోని వ్యవసాయ విశ్వవిద్యాలయంలో ప్రత్యేక వేడుకలు నిర్వహించారు. తొలుత వ్యవస్థాపక దినోత్సవ వేడుకలను నాబార్డు మాజీ చైర్మన్ గోవిందరాజులు, ఆచార్య ఎన్ జి రంగా వ్యవసాయ విశ్వ విద్యాలయ ఉప కులపతి డాక్టర్ పి వి సత్యనారాయణ, రిజిస్ట్రార్ ఏ. మణి తోడుగా జిల్లా కలెక్టర్ జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు.ఈ సందర్భంగా వేడుకలకు విశిష్ట అతిథిగా హాజరైన జిల్లా కలెక్టర్ సాయికాంత్ వర్మ మాట్లాడుతూ 63 ఏళ్ల లెగసీ కలిగిన వ్యవసాయ విశ్వవిద్యాలయ వేడుకల్లో పాల్గొనడం సంతోషదాయకమని, అదేవిధంగా జాతీయ ప్రాముఖ్యత గల వ్యవసాయ విశ్వవిద్యాలయం జిల్లాలో ఉండడం గుంటూరు జిల్లాకే గర్వకారణమన్నారు. సాధారణ విద్యార్థికి అర్థం కాని ఎన్నో వినూత్న మైన కోర్సులు వ్యవసాయ విశ్వవిద్యాలయం లో ఉన్నాయని తెలిసిందన్నారు. విభిన్న రకాల వరి వంగడాలను అభివృద్ధి చేయడం ద్వారా దేశానికే ధైర్యాన్నిచ్చిన విశ్వవిద్యాలయమని కొనియాడారు. అదేవిధంగా ప్రస్తుతమున్న వ్యవసాయ పద్ధతులలో చిన్న చిన్న మార్పులతో రైతుల ఆదాయాన్ని ఏ విధంగా పెంచాలనే కోణంలో శాస్త్రవేత్తలు ఆలోచించాలన్నారు. రైతు తయారు చేసే ఉత్పత్తులకు వ్యాల్యూ ఎడిషన్ జోడించడం ద్వారా ఆదాయ వనరులు పెరిగే విధంగా ఆలోచన సాగాలన్నారు. అలాగే మన పూర్వీకుల్లో లక్షల మందిలో ఒకరికి సోకే క్యాన్సర్ వ్యాధి ప్రస్తుతం ఏ స్థాయిలో ప్రబలిందో అందరికీ తెలిసిందేనన్నారు. ఇందుకు ప్రధాన కారణం మనం తీసుకునే ఆహారమేనన్నారు. భోజనం మంచి ఔషధంగా ఏ విధంగా ఉపయోగపడుతుందనే కోణంలో ఆలోచించాలన్నారు. ప్రకృతిని కాపాడుతూ, హానికరమైన ఎరువులను ఉపయోగించకుండా రైతుకు సరైన తోడ్పాటు అందించాలన్నారు. ఈ సంవత్సరం ఎల్ నినో సంవత్సరంగా ప్రకటించినందున విపరీత ఉష్ణోగ్రతల కారణంగా రైతులు ఇబ్బంది పడకుండా శాస్త్రవేత్తలు చొరవ చూపాలన్నారు. ఇందుకు అవసరమైన సహాయ సహకారాలు జిల్లా యంత్రాంగం నుండి అందిస్తామన్నారు.ఆచార్య ఎన్ జి రంగా వ్యవసాయ విశ్వ విద్యాలయ ఉప కులపతి డాక్టర్ పి వి సత్యనారాయణ మాట్లాడుతూ విశ్వవిద్యాలయ ఘన కీర్తిని కొనసాగించేందుకు, అలాగే రైతులకు ఉపయోగపడే విధంగా భవిష్యత్తు ప్రణాళికల గురించి వివరించారు. పంటల వైవిధ్యీకరణ, పంటల సాంద్రతను పెంచడం ద్వారా రైతుల ఆదాయాన్ని పెంచేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. అధిక సూక్ష్మ పోషకాలు ఉండే నూతన వంగడాల సృష్టికి కృషి చేస్తున్నామన్నారు. అలాగే రోజురోజుకీ తీవ్రమవుతున్న వ్యవసాయ కూలీల కొరతను తీర్చేందుకు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ద్వారా ఆలోచన చేస్తున్నామన్నారు. అదేవిధంగా రాష్ట్రవ్యాప్తంగా అగ్రి టెక్ స్కిల్ అండ్ ఇంక్యుబేషన్ సెంటర్ల ఏర్పాటుకు చర్యలు చేపడుతున్నామన్నారు. ఘన జీవామృతాల వృద్ధికి సైతం కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నామన్నారు.ఈ సందర్భంగా నూతన వంగడాలను సృష్టించిన శాస్త్రవేత్త రాణి చోప్రా ను బంగారు పతకం మెమెంటో తో, ఎంవి రెడ్డి గారి పేరుతో ఏర్పాటుచేసిన పురస్కారాన్ని చిలకలూరిపేటకు చెందిన రైతు నాగభైరవ శ్రీనివాసరావును ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో శాస్త్రవేత్తలు, విద్యార్థిని విద్యార్థులు, రైతు సోదరులు, పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

# ఏ ఎన్ యు దూరవిద్య పీజీ, డిప్లమా పరీక్ష ఫలితాలు విడుదలమంగళగిరి (ఆచార్యనాగార్జున యూనివర్సిటీ)

కందనవోలు జూన్ 12ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం దూరవిద్య కేంద్రం పరిధిలో ఈ ఏడాది జనవరి, ఫిబ్రవరి మాసాలలో జరిగిన పలు పీజీ, డిప్లమా పరీక్ష ఫలితాలను దూరవిద్య కేంద్రం డైరెక్టర్ ఆచార్య వంకాయలపాటి వెంకటేశ్వర్లు శుక్రవారం విడుదల చేశారు. ఎంఏ హిస్టరీ, సంస్కృతం, ఎం హెచ్ ఆర్ ఎం 1,2,3,4 సెమిస్టర్ రెగ్యులర్, సప్లిమెంటరీ, డిప్లమా ఇన్ సైకాలజీ పరీక్ష ఫలితాలను విడుదల చేసినట్లు వారు తెలిపారు. ఈనెల 24వ తేదీలోగా రీవాల్యుయేషన్కు దరఖాస్తులు అందజేయాలని సూచించారు. పీజీ కోర్సులకు ప్రతి పేపర్ కు రూ. 1400 చొప్పున ఫీజు చెల్లించాలని చెప్పారు. పూర్తి చేసిన దరఖాస్తులను ఈనెల 30వ తేదీలోగా పరీక్షల కోఆర్డినేటర్ కార్యాలయానికి అందజేయాలని సూచించారు. పూర్తి వివరాలను వర్సిటీ వెబ్సైట్ నుండి పొందవచ్చని సూచించారు. కార్యక్రమంలో ఐసిటి డైరెక్టర్ ప్రభాకర్, పరీక్షల విభాగ డిప్యూటీ రిజిస్ట్రార్ జైనలుద్దీన్, అసిస్టెంట్ రిజిస్ట్రార్ కోదండపాణి, కృష్ణవేణి ఉద్యోగులు బి. రాజశేఖర్, ఎన్. రాజేంద్రప్రసాద్ డి. నవీన్, సుబ్బారావు, కంప్యూటర్ సిబ్బంది వలి తదితరులు పాల్గొన్నారు.



# జిల్లా కలెక్టర్ ను మర్యాద పూర్వకంగా కలిసిన అసిస్టెంట్ కలెక్టర్లు..!





కందనవోలు వైస్సార్ కడపక్షేత్రస్థాయి పర్యటనలో భాగంగా జిల్లాకు వచ్చిన ఎనిమిది మంది అసిస్టెంట్ కలెక్టర్లు జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి ని మర్యాద పూర్వకంగా కలిసి అభినందనలు తెలియజేశారు.రాష్ట్రంలోని వివిధ ప్రాముఖ్యత కలిగిన ప్రాంతాల క్షేత్ర స్థాయి పర్యటనలో భాగంగా శుక్రవారం జిల్లాలోని సుప్రసిద్ధ పర్యాటక కేంద్రం గండికోటను సందర్శించిన అసిస్టెంట్ కాలెక్టర్ల బృందం.. అనంతరం రాష్ట్రానికే స్ఫూర్తిగా జిల్లా కలెక్టర్ వినూత్న అవిష్కరణతో అమలులోకి వచ్చిన స్మార్ట్ కిచెన్ వ్యవస్థను ప్రత్యక్షంగా పరిశీలించారు. అందులో భాగంగా ఎర్రగుంట్ల స్మార్ట్ కిచెన్ భవనాన్ని పరిశీలించారు. మధ్యాహ్నం కడపలో జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరిని ఆయన బంగ్లాలో మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దంపతులు వారితో కలిసి మధ్యాహ్న విందును చేసి.. చక్కటి ఆతిథ్యం అందించారు. శిక్షణలో భాగంగా.. పరిపాలన సంబంధిత అంశాలపై జిల్లా కలెక్టర్ నుండి పలు సూచనలు, సలహాలను స్వీకరించిన అసిస్టెంట్ కలెక్టర్లు కడప జిల్లా చారిత్రక వైభవానికి ఫిదా అయ్యామని ఇక్కడి పర్యాటక వనరులు, ఇక్కడి ప్రజల స్వభావం, జీవనశైలి మమకారం మేళవించినట్లుందని సంతోషం వ్యక్తం చేశారు. మొదటిసారిగా జిల్లాకు వచ్చిన అసిస్టెంట్ కలెక్టర్లకు చిరు కానుకను అందజేసి సత్కరించారు. కాగా చక్కటి ఆతిథ్యం అందించిన జిల్లా కలెక్టర్ దంపతులకు వారు ధన్యవాదాలు తెలియజేసారు.సాయంత్రం జిల్లాలోని చారిత్రక, పురాతన శ్రీ ఒంటిమిట్ట కోదండరామ స్వామి ఆలయంలను సందర్శించిన అసిస్టెంట్ కలెక్టర్ల బృందం.. జిల్లాలో పర్యటనను ముగించుకుని వెళ్లారు.క్షేత్రస్థాయి పర్యటనకు వచ్చిన వారిలో.. అసిస్టెంట్ కలెక్టర్లు.. సిహెచ్. శ్రవణ్ కుమార్ రెడ్డి, (ఏలూరు), హరిఓం పాండ్య (శ్రీకాకుళం), జిల్లా ఆదిత్య శర్మ (తూర్పుగోదావరి), నమ్రత్ అగర్వాల్ (కృష్ణా), పవన్ తేజ ఏఆర్ (ఎస్పీఎస్ నెల్లూరు), ప్రియా (కాకినాడ), సుయాస్ కుమార్ (అనంతపురం), వెంకటేష్ బన్న (చిత్తూరు) ఉన్నారు. ఈ కార్యక్రమంలో వారివెంట జిల్లా పర్యాటక శాఖ అధికారి సురేష్ కుమార్, స్మార్ట్ కిచెన్స్ జిల్లా నోడల్ అధికారి జోయల్ విజయ్ కుమార్, రెవెన్యూ అధికారులు తదితరులు ఉన్నారు.

# విద్యుత్ తీగలు అపహరించిన ఐదుగురు నిందితులు అరెస్ట్..



మాచవరం కందనవోలు జూన్ 12 పల్నాడు జిల్లా మాచవరం మండలం మరియు బెల్లంకొండ మండలంలోని పలు గ్రామాల్లో పంట పొలాల్లో ఉన్న విద్యుత్తు తీగలు, ట్రాన్స్ఫార్మర్లలో ఉన్న రాగి వైర్లను అపహరించిన నలుగురు నిందితులను వీరి వద్ద కొన్న వ్యాపారిని కూడా అరెస్టు చేసినట్లు మాచవరం పోలీసులు తెలిపారు. గత 20 రోజులుగా ఈ రెండు మండలాల్లో పలు గ్రామాల్లో పంట పొలాల్లో ఉన్న ఈ వైర్లను అపహరించి గుంటూరుకు చెందిన శ్రీనివాసరావు అనే వ్యక్తికి విక్రయించడం జరిగిందని తెలిపారు. సమాచారం మేరకు నిందితులైన రుక్మిణి పురం గ్రామానికి చెందిన కటికం శేషగిరి వడితే రంగనాయక్ కొత్త గణేషన్ పాడు గ్రామానికి చెందిన ఇద్దరు మైనర్లు మొత్తం ఐదుగురిని మాచవరం మండలం పిల్లుట్ల ప్రాంతంలో శుక్రవారం అరెస్టు చేసి వారి వద్ద ఉన్న వైర్లను స్వాధీనపరుచుకొని రిమాండ్ నిమిత్తం కోర్టులో హాజరు పరిచినట్లు పోలీస్ వారు తెలిపారు.

# విద్యార్థులకు పాఠ్య పుస్తకాలను పంపిణీ చేసిన కలెక్టర్,జాయింట్ కలెక్టర్



తుగ్గలి కందనవోలు న్యూస్: మండల కేంద్రమైన తుగ్గలి లో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల యందు విద్యనభ్యసిస్తున్న విద్యార్థులకు శుక్రవారం రోజున జిల్లా కలెక్టర్ సిరి, జాయింట్ కలెక్టర్ నూరుల్ ఖమర్,జిల్లా విద్యాధికారి సుధాకర్ లు విద్యార్థులకు టెక్స్ట్ బుక్స్,వర్క్ బుక్స్, డిక్షనరీలను పంపిణీ చేశారు.అనంతరం వారు మాట్లాడుతూ విద్యార్థులందరూ పాఠ్యపుస్తకాలను సద్వినియోగం చేసుకొని మంచి చదువులు చదివి ఉన్నత శిఖరాలను చేరాలని వారు విద్యార్థులకు తెలియజేశారు.ప్రతి ఏటా గవర్నమెంట్ పాఠశాలల యందు ఉత్తీర్ణత శాతం పెరగాలని ఆమె ఉపాధ్యాయులకు,విద్యార్థులకు తెలియజేశారు.ప్రభుత్వ పాఠశాలల యందు విద్యార్థులు ప్రైవేటు పాఠశాలలకు దీటుగా మంచి మార్కులు సాధించారని వారు తెలియజేశారు.ప్రభుత్వం విద్యార్థుల కొరకు ప్రవేశపెట్టిన అన్ని పథకాలను, వసతులను సద్వినియోగం చేసుకోవాలని వారు విద్యార్థులకు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారులు ప్రవీణ,రమా వెంకటేశ్వర్లు,ప్రధానోపాధ్యాయులు ఆగస్టిన్,ఉపాధ్యాయులు,ఫిజికల్ డైరెక్టర్ చందు నాయక్,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# వెన్నుపోటుకు రెండేళ్లు ? భారీ నిరసన కార్యక్రమం







కందనవోలు కర్నూలుప్రజలకు ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయడంలో పూర్తిగా విఫలమైన కూటమి ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానాలకు నిరసనగా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కర్నూలు నగరంలో భారీ నిరసన కార్యక్రమం నిర్వహించబడింది.వైఎస్ఆర్సిపి కర్నూలు అసెంబ్లీ ఇంచార్జ్ ఎస్వీ మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు మరియు ప్రజలు పాల్గొని ప్రభుత్వ వైఫల్యాలపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.ఆర్ఎక్స్ రోడ్డు నుంచి జిల్లా పరిషత్ వరకు భారీ ర్యాలీగా కొనసాగిన ఈ నిరసన కార్యక్రమంలో పాల్గొన్న ప్రజలు “హామీలు అమలు చేయాలి”, “ప్రజా సమస్యలు వెంటనే పరిష్కరించాలి” అంటూ నినాదాలతో కర్నూలు నగరాన్ని మార్మోగించారు.ఈ కార్యక్రమంలో కర్నూలు పార్లమెంట్ సమన్వయకర్త బుట్టా రేణుక వైఎస్ఆర్సిపి రాష్ట్ర మహిళ విభాగ వర్కింగ్ ప్రెసిడెంట్ ఎస్వీ విజయ మనోహరి పాల్గొని కార్యకర్తలకు సంఘీభావం తెలిపారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ప్రజలకు అన్యాయం జరిగితే వైఎస్ఆర్సిపి ఎప్పటికీ మౌనంగా ఉండదని, ప్రజల పక్షాన నిరంతరం పోరాటం కొనసాగిస్తామని స్పష్టం చేశారు.ప్రజల కోసం పోరాటం ఆగదు వైఎస్ఆర్సిపి ప్రజల పక్షాన ఎల్లప్పుడూ నిలుస్తుంది

# శ్రీవారి సేవలో ఏపీ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి

**ఏపీ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ లీసా గిల్ శుక్రవారం తిరుమల శ్రీ వేంకటేశ్వర స్వామిని దర్శించుకున్నారు**

.తిరుమల, జూన్ 12కందనవోలు ముందుగా ఆలయం వద్దకు చేరుకున్న ఆమెకు టీటీడీ ఈవో శ్రీ ముద్దాడ రవిచంద్ర, అదనపు ఈవో శ్రీ సి.హెచ్.వెంకయ్య చౌదరి, సీవీఎస్వో శ్రీ మురళీకృష్ణ ఆహ్వానించగా, అర్చకులు సాంప్రదాయబద్ధంగా ఇస్తికఫాల్ స్వాగతం పలికారు.దర్శనానంతరం రంగ నాయకులు మండపం వద్ద ఆమెకు పండితులు వేదాశీర్వచనం అందించగా ఈవో, అదనపు ఈవో తీర్థ ప్రసాదాలు, చిత్ర పటాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఈవో శ్రీ లోకనాథం, ఇతర అధికారులు పాల్గొన్నారు



# బాలికపై లైంగిక దాడిలో నిందితుడికి 20 ఏళ్ల కఠిన జైలు శిక్ష..

కందనవోలు న్యూస్, అలంపూర్ : నేరస్తులకు శిక్ష పడేలా కృషి చేసిన అధికారులను అభినందించిన జిల్లా ఎస్పీ శ్రీ టి. శ్రీనివాస రావు. మైనర్ బాలికను బలాత్కారం చేసిన కేసులో నిందితుడికి ×20 సంవత్సరాల జైలు శిక్ష మరియు రూ. 20,000/- జరిమాన విధిస్తూ గౌరవ ప్రిన్సిపాల్ డిస్టిక్ అండ్ సెషన్స్ జడ్జ్ - కం- ఫోక్సో కోర్టు గద్వాల, జడ్జ్ శ్రీ వి. శ్రీనివాస్ × ఈ రోజు తీర్పును వెల్లడించారు.అలంపూర్ మండలంలోని ఒక గ్రామము చెందిన మహిళ తేది:28.04.2021 నాడు అలంపూర్ పోలీస్ స్టేషన్ కు వచ్చి మైనర్ అయిన తన కూతురు పై తేది 27.04.2021 రోజున సాయంకాలం మేకలను మోపుతుండగా, పింజరి పెద్ద హుస్సేన్ అలియాస్ నడిపి హుస్సేన్ బ/నీ గోకారి, వయసు 35 సంవత్సరాలు, కులం పింజరి, వృత్తి వ్యవసాయం, అల్లంపూర్ మండలంలోని ఒక గ్రామానికి చెందిన వ్యక్తి తన కూతుర్ని బలాత్కారం చేసి అత్యాచారం చేసినట్టు పిర్యాదు ఇవ్వగా అప్పటి ఎస్సై ఎస్. మధుసూదన్ రెడ్డి, క్రైమ్ నెం. 42/2021, బీ/బ: 376 (з) ఎఖఅ ఉబవఇ 5(ఓ), 6 నీట ఖూఆూా ంఇఃబి -2012 గా కేసు నమోదు చెయ్యగా అప్పటి సి.ఐ. ఎమ్. వెంకటరామయ్య విచారణ చేయడం జరిగింది. కొద్ది రోజులకు సి.ఐ. వెంకటరామయ్య ట్రాన్ఫర్ కాగా కొత్తగా వచ్చిన సిఐ ఏ.సూర్య నాయక్ విచారణ పూర్తి చేసి, కోర్టు లో చార్జి షీట్ వేశారు .కోర్టు లో ట్రయల్స్ నడుస్తున్న సమయంలో జిల్లా అదనపు ఎస్పీ శ్రీ కె. శంకర్ గారి ఆదేశాల మేరకుడి.ఎస్పి మొగిలయ్య పర్యవేక్షణలో, అలంపూర్ సీఐ వి. ప్రదీప్ కుమార్, అలంపూర్ ఎస్సై ఎమ్. రామకృష్ణ, గద్వాల భరోసా కేంద్రం బృందం సాక్షులను పకడ్బందీగా బ్రీఫింగ్ చేసి తగిన చర్యలు తీసుకొని నేరస్తులను కోర్టులో ప్రవేశపెట్టగా పూర్వపరాలను విన్న ×గౌరవ ప్రిన్సిపాల్ డిస్టిక్ అండ్ సెషన్స్ జడ్జ్ - కం- ఫోక్సో కోర్టు గద్వాల, జడ్జ్ శ్రీ వి. శ్రీనివాస్ నిందితుడుకి 20 సంవత్సరాల కఠిన కారాగర శిక్ష జైలు శిక్ష మరియు 20,000/- వేల రూపాయల జరిమానా విధిస్తూ తీర్పునిచ్చారు.కోర్టులో నిందితుడికి శిక్షపడేలా కృషి చేసిన అప్పటి ఇన్వెస్టిగేషన్ అధికారులు వెంకటరామయ్య, సూర్య నాయక్, ప్రస్తుత డి. ఎస్పీ మొగిలయ్య, సీఐ వి ప్రదీప్ కుమార్, ఎస్సై రామకృష్ణ, అడిషనల్ పిపి. కె.వినోద్ కుమార్, గద్వాల భరోసా కేంద్రం బృందం మరియు కోర్టు డ్యూటీ అధికారులు ఎస్సై జిక్కి బాబు, హెడ్ కానిస్టేబుల్ సాయి బాబా, కానిస్టేబుల్ మాభాషలను జిల్లా ఎస్పీ శ్రీ టి.శ్రీనివాస రావు అభినందించారు.

# రాష్ట్రస్థాయి సీనియర్ పురుషుల హాకీ ఛాంపియన్‌షిప్ లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ శ్యామ్ ప్రసాద్







కందనవోలు ధర్మవరంశ్రీ సత్యసాయి జిల్లా ధర్మవరం పట్టణంలోని ప్రభుత్వ హైస్కూల్ గ్రౌండ్ (బి.వి.ఆర్. పెవిలియన్) వేదికగా 16వ హాకీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర స్థాయి ఇంటర్ డిస్ట్రిక్ట్ సీనియర్ పురుషుల హాకీ ఛాంపియన్‌షిప్ - 2026 పోటీలు అత్యంత వైభవంగా ప్రారంభమయ్యాయి. ధర్మాంబ అథ్లెటిక్ అసోసియేషన్ 75 సంవత్సరాల డైమండ్ జూబ్లీ వేడుకల సందర్భంగా హాకీ శ్రీ సత్యసాయి జిల్లా విభాగం ఆధ్వర్యంలో ఈ ప్రతిష్ఠాత్మక టోర్నమెంట్‌ను నిర్వహిస్తున్నారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమానికి శ్రీ సత్యసాయి జిల్లా కలెక్టర్ ఏ. శ్యామ్ ప్రసాద్ గారు ముఖ్య అతిథిగా విచ్చేసి పోటీలను అధికారికంగా ప్రారంభించారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఇలాంటి ప్రతిష్ఠాత్మక రాష్ట్ర స్థాయి క్రీడా పోటీలను నిర్వహించడం సంతోషకరమని పేర్కొన్నారు. గ్రామీణ మరియు పట్టణ ప్రాంతాల్లోని క్రీడాకారులలో దాగి ఉన్న ప్రతిభను వెలికితీసేందుకు ఇటువంటి వేదికలు ఎంతో దోహదపడతాయని ఆయన అభిప్రాయపడ్డారు. క్రీడలు శారీరక దారుఢ్యానికే కాకుండా, మానసిక ఉల్లాసానికి, క్రీడాకారుల మధ్య క్రమశిక్షణ, ఐక్యతను పెంపొందించడానికి ఉపయోగపడతాయన్నారు. ఆంధ్రప్రదేశ్ నలుమూలల నుండి వచ్చిన క్రీడాకారులు క్రీడా స్ఫూర్తితో రాణించి, జిల్లాకు, రాష్ట్రానికి మంచి పేరు తీసుకురావాలని కలెక్టర్ ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో జిల్లా క్రీడా శాఖ అధికారి కిషోర్ , ధర్మవరం మున్సిపల్ కమిషనర్ వెంకటరమణయ్య, హాకీ ఆంధ్రప్రదేశ్ ప్రెసిడెంట్ చాణుక్య రాజు , జనరల్ సెక్రటరీ హర్షవర్ధన్ , వైస్ ప్రెసిడెంట్ బి సూర్యప్రకాష్ , ధర్మాంబా అథ్లెటిక్స్ అసోసియేషన్ గౌరవాధ్యక్షులు, పళ్లెం వేణుగోపాల్ ,ఆర్. డీ.టి స్పోర్ట్స్ డైరెక్టర్ సాయికుమార్.ధర్మవరం ఫిజికల్ డైరెక్టర్లు మరియు క్రీడాకారులు, క్రీడాభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# హామీలు నెరవేర్చక ప్రజలను వెన్నుపోటు పొడిచిన కూటమి ప్రభుత్వం వైసీపీ ఎమ్మెల్యే బాలనాగిరెడ్డి






కోసిగి (కందన వోలు న్యూస్ )కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండేళ్లు పూర్తయినా ఇచ్చిన హామీలు అమలు నెరవేర్చాలేక ,ప్రజలను వెన్నుపోటు పొడిచిన “చంద్రబాబు అని మంత్రాలయం వైసీపీ ఎమ్మెల్యే బాలనాగిరెడ్డి అన్నారు. మండల కేంద్రంలో శుక్రవారం నియోజకవర్గ వెన్నుపోటుకు రెండేళ్లు”కార్యక్రమం భారీ ర్యాలీ తో నిరసన చేపట్టారు. ఎమ్మెల్యే బాలనాగిరెడ్డి మాట్లాడుతూ కూటమితోనే అధికారంలోకి రావడం తప్ప చంద్రబాబు సింగల్ గా పోటీ చేసి గెలవడం అసాధ్యమన్నారు. యువతకు నిరుద్యోగ భృతి, మహిళలకు ఆడబిడ్డ నిధి, అమలు చేసిందే లేదన్నారు, నిరంతరం ప్రజా శ్రేయస్సు కోనవే తమ కుటుంబం పనిచేస్తమన్నారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో వైసిపి పార్టీ సత్తా ఏంటో చూపించాలన్నారు సంక్షేమ పాలన అంటూ సంక్షోభం చూపిస్తున్నారు. చంద్రబాబు ప్రభుత్వం చేస్తున్న మోసాలను ప్రజలు గమనించాలన్నారు.కోసిగి మండల నాయకులు ఎమ్మెల్యే బాలనాగిరెడ్డి, వైసీపీ జిల్లా ఉపాధ్యక్షులు ప్రదీప్ రెడ్డి, జిల్లా కార్యదర్శి మురళి రెడ్డి కి ఘనంగా స్వాగతం పలికి శాలువ పూలమాలతో సన్మానించారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు, ఎంపీపీ లవకుశ ఈరన్న, శ్యామ్ సుందర్ రాజ్, దలవాయి మంగమ్మ, కొరివి నాగరాజ్, గానిగి వీరస్వామి , ముకుంద కిష్టప్ప, బుగేని గోవిందు, కాంట్రాక్ట్ నాగరాజు,బావురం ఆంజనేయులు,కట్టెల నరసింహ,దాభా కుమార్, వేమరెడ్డి,సౌఖత్, బుల్లి నరసింహులు, ప్రతాప్,కార్యకర్తలు, మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు ,

# ఇంధనాన్ని పొదుపు చేద్దాం, ప్రజా రవాణాను వాడదాం”

**ఆర్టీసీ బస్సులో ప్రయాణించి ఆదర్శంగా నిలిచిన జిల్లా కలెక్టర్ డా.ఏ. సిరి, జేసీ నూరుల్ ఖమర్**

కందనవోలు కర్నూలుఇంధన వినియోగాన్ని తగ్గించి, ప్రజా రవాణా వ్యవస్థను ప్రోత్సహించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి తెలిపారు.శుక్రవారం ప్రభుత్వం చేపట్టిన ఇంధన పొదుపు (ఈబీవశ్రీ అనీనిబవతీలజీబితినీని) చర్యల్లో భాగంగా ఒక్క నెల-ఒక నియోజకవర్గం-నాలుగు పర్యటనలు కార్యక్రమంలో భాగంగా పత్తికొండ నియోజకవర్గంలోని తుగ్గలి మండలంలో నిర్వహిస్తున్న కార్యక్రమంలో పాల్గొని ప్రజల నుండి సమస్యల వినతులను స్వీకరించేందుకు ప్రభుత్వ వాహనంలో కాకుండా ఆర్టీసీ బస్సులో జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి, జాయింట్ కలెక్టర్ నూరుల్ ఖమర్ ప్రయాణించి ఆదర్శంగా నిలిచారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా అధికారులు, సిబ్బంది, ప్రజలు ఇంధన పొదుపు చర్యల్లో భాగస్వాములు కావాలని కలెక్టర్ పిలుపునిచ్చారు.. సాధ్యమైనంత వరకు వ్యక్తిగత వాహనాలను తగ్గించి, ఆర్టీసీ బస్సులు వంటి ప్రజా రవాణా వ్యవస్థలను వాడటం అలవాటు చేసుకోవాలన్నారు. మన సొంత రవాణా సంస్థ అయిన ఆర్టీసీ బస్సులను ఆదరించడం ద్వారా పర్యావరణానికి మేలు జరగడమే కాకుండా, ప్రభుత్వ సంస్థలు బలోపేతం అవుతాయన్నారుకలెక్టర్ తో పాటు డి ఆర్ డి ఏ పిడి రమణ రెడ్డి, ఆర్ డబ్ల్యూ ఎస్ ఎస్ఈ మనోహర్, ఆర్టీసీ ఆర్ ఎమ్ శ్రీనివాసులు, డి ఎస్ ఓ రాజా రఘువీర్, డి పి ఓ భాస్కర్, డ్వామా ఏపిడి మాధవి, తదితరులు పాల్గొన్నారు.



# పుట్టపర్తి మున్సిపల్ కార్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ శ్యామ్ ప్రసాద్

**విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరిక**

**పట్టణంలో పారిశుధ్యం, మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యత ఇవ్వాలని ఆదేశం**





కందనవోలు పుట్టపర్తిశ్రీ సత్యసాయి జిల్లా కేంద్రమైన పుట్టపర్తి మున్సిపల్ పరిపాలనా యంత్రాంగం పనితీరును మెరుగుపరచడమే లక్ష్యంగా జిల్లా కలెక్టర్ ఏ. శ్యామ్ ప్రసాద్ గారు మున్సిపల్ కార్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కార్యాలయంలోని వివిధ విభాగాలను పరిశీలించి, రికార్డులను క్షుణ్ణంగా తనిఖీ చేశారు. సిబ్బంది హాజరు శాతాన్ని, ప్రజల నుంచి వచ్చే అర్జీల పరిష్కార ప్రక్రియను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజలకు మెరుగైన, పారదర్శకమైన సేవలు అందించడమే ప్రభుత్వ ముఖ్య ఉద్దేశమని స్పష్టం చేశారు. విధులకు ఆలస్యంగా వచ్చే వారిపై, ప్రజా సమస్యల పట్ల అలసత్వం వహించే అధికారులపై శాఖాపరమైన కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు.పుట్టపర్తి అంతర్జాతీయ ఆధ్యాత్మిక కేంద్రం కావడంతో పట్టణాన్ని ఎల్లప్పుడూ పరిశుభ్రంగా ఉంచాలని, డ్రైనేజీల పూడికతీత పనులను నిరంతరం పర్యవేక్షించాలని అధికారులను ఆదేశించారు.స్పందన' మరియు ఇతర ప్రజా ఫిర్యాదుల విభాగాల ద్వారా వచ్చే ప్రతి అర్జీని గడువు లోపల నాణ్యతతో పరిష్కరించాలని, దరఖాస్తుదారులకు స్పష్టమైన సమాచారం ఇవ్వాలని సూచించారు.పట్టణంలో జరుగుతున్న సిమెంట్ రహదారులు, తాగునీటి సరఫరా మరియు వీధి దీపాల నిర్వహణ పనులను వేగంగా పూర్తి చేయాలని మున్సిపల్ కమిషనర్‌ను ఆదేశించారు.మున్సిపాలిటీకి రావాల్సిన ఆదాయ వనరులు, పన్నుల వసూళ్ల ప్రగతిపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలన్నారు.ఈ తనిఖీ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ జి. శ్రీనివాసులు, ఇంజనీరింగ్ విభాగం అధికారులు మరియు మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

# క్రమశిక్షణతో విధులు నిర్వహించాలి.

**ఆదోనిలో పరేడ్ పరిశీలన.ప్రజలకు మెరుగైన సేవలు అందించాలి...**





కందనవోలు కర్నూలు సదరన్ రీజియన్ హోంగార్డ్స్ కమాండెంట్ మహేష్ కుమార్ సదరన్ రీజియన్ హోంగార్డ్స్ కమాండెంట్ ఎం. మహేష్ కుమార్ శుక్రవారం ఆదోనిలో పర్యటించి హోంగార్డుల పరేడ్‌ను పరిశీలించారు. విధుల నిర్వహణ, క్రమశిక్షణ, సంక్షేమం మరియు ప్రజలకు అందిస్తున్న సేవలపై సమీక్ష నిర్వహించారు.ట్రాఫిక్ నియంత్రణ, శాంతిభద్రతల పరిరక్షణలో హోంగార్డుల పాత్ర కీలకమని పేర్కొంటూ, ప్రజలతో మర్యాదపూర్వకంగా వ్యవహరిస్తూ అంకితభావంతో విధులు నిర్వహించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో హోంగార్డ్స్ డీఎస్పీ ప్రసాద్ , ఆర్ఐ పోతల రాజు పాల్గొన్నారు.

# చంద్రబాబు వెన్నుపోటుకు రెండేళ్లు"

## నందికొట్కూరులో వైసీపీ భారీ నిరసన ర్యాలీ,బహిరంగ సభ





కందనవోలు నందికొట్కూరు :వైఎస్ఆర్సీపీ నందికొట్కూరు నియోజకవర్గ సమన్వయకర్త డా.సుదీర్ దారా ఆధ్వర్యంలో "చంద్రబాబు వెన్నుపోటుకు రెండేళ్లు" కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమాన్నికి నియోజకవర్గ పరిశీలకులు బుడ్డా శేషిరెడ్డి హాజరయ్యారు.వైఎస్ఆర్సీపీ పార్టీ కార్యాలయం నుండి పటేల్ కూడలి వరకు చంద్రబాబు డౌన్ డౌన్ అంటూ నినాదాలు చేస్తూ భారీ ర్యాలీ నిర్వహించి, పటేల్ కూడలిలో బహిరంగ సభ చేపట్టారు. అనంతరం పటేల్ విగ్రహానికి పూలమాల వేసి నివాళు లర్పించారు.అనంతరం డా"సుదీర్ మాట్లాడుతూ ఎన్టీఆర్ ను వెన్నుపోటు పొడిచి వచ్చిన చంద్రబాబు ప్రజలకు ఏమి చేస్తాడని టీడీపీ అధికారంలోకి వచ్చాక నందికొట్కూరులోని ముచ్చుమర్రి గ్రామంలో వాసంతి అనే బాలికపై అత్యాచారం జరిగితే ఆ పాప ఆచూకీ ఇంత వరకు లేదని మరి ఇక్కడ ఉన్న ఎమ్మెల్యే,ఎంపీ ఏమి చేసున్నారు?.రాష్ట్ర ప్రభుత్వం హోమ్ మినిస్ట్రర్, పవన్, లోకేష్ ఏమి చేస్తున్నారని ప్రశ్నించారు. రెండున్నర సంవత్సరాలు గడిచిన ఇంత వరకు ఆ పాప ఆచూకీ లేదు,ఆ పాప కోసం తల్లిదండ్రులు ఎదురు చేస్తున్న ఈ ప్రభుత్వం కి పట్టదు అని, ఇక్కడ ఉన్న జిల్లా ఎస్పీ, పోలీసులు ఏమి చేస్తున్నారు. నందికొట్కూరు చుట్టూ నీరు ఉన్న మా నియోజకవర్గ0లో నీరు లేదు మరి ఇక్కడ ఉన్న లీడర్లు ఎమ్మెల్యలుగా, మంత్రులు గా చేసేదే మరి ఎందుకు నీరు తీసుకుని రాలేదు అంటే నందికొట్కూరు ప్రజలు అంటే అంత చిన్న చూపా అని ప్రశ్నించారు. డా'సుదీర్ దారా ఇక్కడ ఉన్న అవినీతి రాష్ట్రంలో ఎక్కడ లేదు.నందికొట్కూరులో ఎక్కడ చూసిన అవినీతినే, మున్సిపాలిటీలో కంప్యూటర్ల కొనుగోలు నుండి మేజర్ వర్కుల వరకు అంతా అవినీతి మున్సిపాలిటీలో పేరుకుపోయింది....డా"సుదీర్ దారా వాపోయారు. నందికొట్కూరు అభివృద్ధి చేయండి అంటే మన ఉమ్మడి జిల్లాలో ఉన్న ఒక ఎమ్మెల్యే ఆత్మకూరు లాడ్జ్ లో పట్టుపడితే, అక్కడ ఉన్న పోలీసులు ఆ ఎమ్మెల్యేకు ముసుగు కప్పి మరి అక్కడి నుండి తప్పించారు.... ఆ ఎమ్మెల్యే ఎవరో మీకు తెలిసేవుంటుంది అంటూ వ్యాఖ్యానించారు.ఇక్కడ ఉన్న టీడీపీ నాయకులకు నేను ఒక్కటే సవాల్ విసురుతున్న నందికొట్కూరు అభివృద్ధిలో మనం పోటీ పడదాం... మీరు సిద్ధమా అంటూ సవాల్ విసిరారు...చంద్రబాబు "ఎన్నికల ముందు 'సూపర్ సిక్స్' పేరుతో మహిళలు, యువత, రైతులు, నిరుద్యోగులకు అనేక హామీలు ఇచ్చి, అధికారంలోకి వచ్చాక చంద్రబాబు వాటిని పూర్తిగా విస్మరించారు. ప్రజల విశ్వాసాన్ని ద్రోహం చేశారని,"ఆడబిడ్డ నిధి, యువతకు ఉద్యోగాలు, నిరుద్యోగ భృతి, రైతులకు గిట్టుబాటు ధరలు, మహిళలకు ఆర్థిక భరోసా – ఏ హామీ కూడా అమలు కాలేదని,"సంక్షేమ పాలనను పక్కనపెట్టి రెడ్‌బుక్ రాజ్యాంగంతో కక్ష సాధింపు చేస్తోంది కూటమి ప్రభుత్వం. ప్రజల సమస్యలు పరిష్కరించకుండా ప్రచార ఆర్భాటాలతో కాలం గడుపుతోంది.""రైతులకు గిట్టుబాటు ధరలు లేవు, పంటల బీమా లేదు, యూరియా కూడా ఇవ్వలేని దుస్థితిలో ఉంది ఈ ప్రభుత్వం. రైతుల సమస్యలపై మాట్లాడే నైతిక హక్కు టీడీపీ నేతలకు లేదన్నారు.ప్రజలకు ఇచ్చిన హామీలను గుర్తు చేస్తూ గ్రామ గ్రామాన, వార్డు వార్డులో వైఎస్ఆర్సీపీ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తామని, ప్రజా వ్యతిరేక విధానాలపై నిరంతర పోరాటం చేస్తామని డా.సుదీర్ దారా స్పష్టం చేశారు.రాబొయ్యే స్థానిక సంస్థల ఎన్నికల్లో మన సత్త చాటాలని,నాయకులు,కార్యకర్తలు సైనికులుగా పని చేయాలని మీకు బైరెడ్డి సిద్దార్థ రెడ్డి తో పాటు నేను తోడుగా ఉంటానని నాయకులకు కార్యకర్తలకు భరోసానిచ్చారు.నేను రాజకీయాలోకి సేవ చేయడానికి వచ్చా ,ప్రజలు సేవ చేయాలనే నా తపన,నేను మీకు అండగా ఉంటా,నాకు ఏమి వద్దు మీ ప్రేమ,ఆప్యాయత, అనురాగం ఇవ్వండి చాలు....నా ప్రాణం ఉన్నంత వరకు మిమ్మల్ని, నందికొట్కూరు వదిలే ప్రసక్తే లేదని అన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి కలిమాని సా బేగం, పట్టణ అధ్యక్షులు మన్సూర్, మండల కన్వీనర్ పుల్యాల నాగిరెడ్డి,మార్కెట్ రాజు,బాబు,సురేష్ యాదవ్, బొల్లెద్దులా ఏసన్న, రవికుమార్,చిన్న కృష్ణ, కిషోర్, సుధీర్, పాల్గొన్నారు.

## మాంటేశ్వరి పాఠశాలలో జరుగుతున్న అక్రమాలపై చర్యలు తీసుకోవాలని ఎంఈఓ కు వినతి..



కందనవోలు న్యూస్, అలంపూర్: అలంపూర్ మండల కేంద్రంలో ఉన్న మాంటేశ్వరి ప్రైవేటు పాఠశాలలో ఆంధ్ర ఉద్యోగులకు ఇస్తున్న ప్రాధాన్యత తెలంగాణ ఉద్యోగులకు ఇవ్వడం లేదని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు బి నరసింహ జిల్లా ప్రధాన కార్యదర్శి జి రాజు అన్నారు. శుక్రవారం మాంటిస్వరి పాఠశాలలో జరుగుతున్న అక్రమాలపై చర్యలు తీసుకోవాలని మండల విద్యాశాఖ అధికారి ఆర్ అశోక్ కుమార్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు మాట్లాడుతూ అల్లంపూరు మండల కేంద్రంలో ఉన్న మాంటేశ్వరి ప్రైవేటు పాఠశాలలో అనేక అక్రమాలు జరుగుతున్న విద్యాశాఖ జిల్లా అధికారులు పట్టించుకోవడంలేదని విమర్శించారు .మాంటేశ్వరి పాఠశాల యాజమాన్యం ఆంధ్రకు చెందినవారు కావడంతో పాఠశాలలో పనిచేయడానికి ఉపాధి కోసం వస్తున్న ఆంధ్ర ఉద్యోగులకు ఇస్తున్న ప్రాధాన్యత ఉపాధి అవకాశాలు తెలంగాణ ఉద్యోగులకు కార్మికులకు కల్పించడం లేదని అన్నారు .తెలంగాణలో స్కూల్ ఉన్న ఆంధ్ర ఇన్చార్జిలను పెట్టి స్కూల్లో పనిచేస్తున్న తెలంగాణ ఉద్యోగులు కార్మికులను వేధిస్తున్నారని మండిపడ్డారు. స్థానికులకు ఉద్యోగా ఉపాధి అవకాశాలు కల్పించడం లేదని ఉన్న కొద్దిపాటి ఉద్యోగులను కార్మికులను చిన్నచిన్న కారణాలు సాకుగా చూపి విధులనుండి తొలగిస్తున్నారని అన్నారు. స్థానిక విద్యార్థులు చదువుకోవడానికి కూడా సీట్లు ఇవ్వకుండా ఇబ్బంది పెడుతున్నారని అన్నారు ప్రతి ఏడాది అడ్డగోలుగా ఫీజులు పెంచి దోపిడీ చేస్తున్నారని స్కూల్లో స్టేషనరీ ఏర్పాటు చేసి దందా కొనసాగిస్తున్న విద్యాశాఖ అధికారులు చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారని విమర్శించారు. విద్య హక్కు చట్టం ప్రకారం 25% సీట్లు అట్టడుగు కులాల విద్యార్థులకు ఉచితంగా ఇవ్వాలన్న ఇవ్వడంలేదని అన్నారు స్కూల్లో పనిచేస్తున్న ఉద్యోగులు కార్మికులతో వెట్టి చాకిరి చేస్తున్నారని సమయంతో సంబంధం లేకుండా రోజుకు 14 గంటలు పని చేస్తున్నారని అన్నారు. కార్మికులకు పిఎఫ్ ఈఎస్ఐ ప్రమాద బీమా సౌకర్యం కల్పించాలని కోరారు. పాఠశాల నిర్వహించుకోవడానికి అనుమతి తీసుకొని అనధికారికంగా వసతి గృహం నడపడం వల్ల వసతి గృహంలో గత ఏడాది ప్రమాదవశతో ఇద్దరూ కార్మికులు చనిపోయారని అన్నారు వసతి గృహంలో అనేక అక్రమాలు ఆసంగీక కార్యకలాపాలు జరుగుతున్న జిల్లా స్థాయి విద్య అధికారులకు లంచాలు ఇస్తూ వసతి గృహంలో జరుగుతున్న విషయాలు బయటకు రాకుండా చూస్తున్నారని అన్నారు. అనుమతి లేకుండా వసతి గృహం నడుపుతున్న పాఠశాల యాజమాన్యంపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఉద్యోగాల నుండి తొలగించిన ఉద్యోగులను కార్మికులను తిరిగి విధుల్లోకి తీసుకోవాలని ఆంధ్ర ఇన్చార్జిల పెత్తనంతో నలుగుతున్న తెలంగాణ ఉద్యోగులు కార్మికులకు ప్రాధాన్యత గౌరవం ఇవ్వాలని లేనియెడల పాఠశాల ముందు రిలే నిరాహార దీక్షలు చేస్తామని హెచ్చరించారు ఇప్పటికైనా జిల్లా విద్యాశాఖ అధికారులు మాంటేశ్వరి పాఠశాలపై దృష్టి పెట్టాలని కోరారు.కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు జయన్న, కెవిపిఎస్ టౌన్ కార్యదర్శి అయ్యప్ప, గంగన్న, బాధితులు జి శేఖర్, ఆర్ రత్నశేఖర్, తదితరులు పాల్గొన్నారు.

## మండల కేంద్రంలో అంగన్వాడి కేంద్రాలను తనిఖీ చేసిన పిడి విజయ




తుగ్గలి కందనవోలు న్యూస్: మండల కేంద్రమైన తుగ్గలి లో గల అంగన్వాడీ కేంద్రాలను కర్నూలు జిల్లా పిడి విజయ శుక్రవారం రోజున ఆకస్మికంగా తనిఖీ చేశారు. మండల కేంద్రమైన తుగ్గలి లో గల అంగన్వాడీ కేంద్రాలు 1,2,3,4 లను తనిఖీ చేసి రికార్డులను పరిశీలించారు. అదేవిధంగా బాలింతల ద్వారా పలు విషయాలను అడిగి తెలుసుకున్నారు. ఐదు సంవత్సరాలలోపు పిల్లలందరినీ అంగన్వాడీ కేంద్రాలలో చేర్పించాలని తల్లులకు ఆమె తెలియజేశారు. చిన్నారులకు,బాలింతలకు సక్రమంగా పోస్టుకు ఆహారాన్ని పంపిణీ చేయాలని ఆమె అంగన్వాడీ టీచర్లకు తెలియజేశారు. పౌష్టికాహారం లోపం లేకుండా పిల్లలను పరిరక్షించుకోవాలని ఆమె తెలియజేశారు.ఈ కార్యక్రమంలో సూపర్వైజర్లు శకుంతల,అంబికా, అంగన్వాడీ టీచర్లు రంజాని,జ్యోతి, కాంతమ్మ,జయలక్ష్మి, చిన్నారులు, బాలింతలు తదితరులు పాల్గొన్నారు.

# సమస్యల పరిష్కారం ఆశతో వేదికకు పోటెత్తిన జనం

## ప్రజల నుండి ఫిర్యాదులను స్వీకరించిన కలెక్టర్ సిరి,జాయింట్ కలెక్టర్ నూరుల్ ఖమర్



తుగ్గలి కందనవోలు న్యూస్: ఒక్క నెల ? ఒక నియోజకవర్గం ? నాలుగు పర్యటనలు కార్యక్రమంలో భాగంగా పత్తికొండ నియోజకవర్గ పరిధిలోని మండల కేంద్రమైన తుగ్గలి నందు సాధన విద్యానికేతన్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ నందు నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమానికి సమస్యల పరిష్కారం ఆశతో అర్జీలతో జనం పోటెత్తారు. మండల కేంద్రమైన తుగ్గలి సాధన విద్యానికేతన్ నందు శుక్రవారం నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ.సిరి,జాయింట్ కలెక్టర్ నూరుల్ ఖమర్ కు పత్తికొండ ఆర్డిఓ ఓబులేష్, తుగ్గలి తహసిల్దార్ రవి,తుగ్గలి ఎంపీడీవో విశ్వమోహన్ లు ఘనంగా స్వాగతం పలికారు.అనంతరం జిల్లా కలెక్టర్ సిరి,జాయింట్ కలెక్టర్ నూరుల్ ఖమర్ లు ప్రజల నుండి వచ్చే ఫిర్యాదులను స్వీకరించి ఆయా శాఖల అధికారుల సమన్వయంతో సమస్యలు పరిష్కారం చేసే విధంగా చర్యలు చేపట్టారు.ఈ ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమానికి ముఖ్యంగా రీ సర్వే భూముల సమస్యలు,చుక్కల భూముల సమస్యలు అధికంగా వచ్చాయి.ఎన్నిసార్లు అర్జీలను సమర్పించుకున్న రెవెన్యూ అధికారులు భూ సమస్యలను పరిష్కరించడం లేదని ప్రజలు కలెక్టర్ కు తెలియజేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ అధికారులతో మాట్లాడుతూ రైతులకు సంబంధించిన భూ సమస్యలను త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.మండల కేంద్రమైన తుగ్గలి నందు తన సొంత పట్టా భూములో స్మశాన వాటికకు ప్రహరీ గోడ నిర్మాణం చేపడుతుంటే ప్రజలు అడ్డుకుంటున్నారని,స్మశాన వాటికకు హద్దులు ఏర్పాటు చేయాలని వారు అర్జీలు సమర్పించారు. దీనిపై కలెక్టర్ స్పందిస్తూ స్మశాన వాటికకు హద్దులు ఏర్పాటు చేసి సమస్యను పరిష్కారం చేయాలని అధికారులను ఆదేశించారు.అదేవిధంగా బీసీ కాలనీ నుండి పట్టా భూమిలో డ్రైనేజీ నీరు ప్రవహిస్తుందని,ఆ డ్రైనేజీ నీటికి ప్రత్యేక కాలువను ఏర్పాటు చేసి పట్టా భూమిని పరిరక్షించాలని రైతులకు కలెక్టర్ అర్జీను అందజేశారు.దీనిపై కలెక్టర్ స్పందిస్తూ ఈ డ్రైనేజీ నీటి సమస్యకు పరిష్కార మార్గం చూపాలని అధికారులకు ఆమె ఆదేశాలు జారీ చేశారు.అదేవిధంగా హంద్రీనీవా నీటి ద్వారా చెరువులో నింపే కార్యక్రమాన్ని త్వరితగతిన పూర్తి చేయాలని,జియో మైసూర్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ నందు భూముల అందజేసిన స్థానికులకు 70 శాతం మేర ఉద్యోగ అవకాశాలు కల్పించాలని, పెండేకల్ ఆర్.ఎస్ నందు అద్దె భవనంలో బాలుర వసతి గృహం ఉందని,బాలుర వాసవి గృహానికి సొంత భవనం నిర్మించాలని పలువురు కలెక్టర్ కు అర్జీలను అందజేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా స్థాయి అధికారులు,పత్తికొండ డిఎస్పి వెంకటరామయ్య,డిప్యూటీ తహసిల్దార్ సుదర్శన్,ఎంఈఓ 1 ప్రవీణ,మెడికల్ ఆఫీసర్ కిరణ్,ఏవో సురేష్ బాబు, డిప్యూటీ ఎంపీడీవోలు శ్రీహరి,మారుతి ప్రసాద్,ఎంఈఓ 2 రమా వెంకటేశ్వర్లు గౌడ్,ఏపిఎం రాధాకృష్ణ,ఏపీఓ రామకృష్ణ,మండల సర్వేయర్ సుధాకర్,రీసర్వే డిటి మధుమతి, రూరల్ సీఐ పులి శేఖర్ గౌడ్,తుగ్గలి ఎస్సై నరేష్,జొన్నగిరి ఎన్ఐ మల్లికార్జున,మద్దికేర ఎస్సై హరిత, వివిధ శాఖల మండల స్థాయి అధికారులు,పిడిఓ లు,వీఆర్వోలు, విలేజ్ సర్వేయర్లు,ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా కలెక్టర్ కు ఘనంగా స్వాగతం పలికిన సాధన విద్యానికేతన్ కరస్పాండెంట్ దండు భాస్కర్ యాదవ్





తుగ్గలి కందనవోలు న్యూస్: ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమానికి వేదిక అయిన సాధనా విద్యానికేతన్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలకు శుక్రవారం రోజు విచ్చేసిన జిల్లా కలెక్టర్ సిరి కు,జాయింట్ కలెక్టర్ నూరుల్ ఖమర్ కు సాధన విద్యానికేతన్ పాఠశాల కరస్పాండెంట్ దండు భాస్కర్ యాదవ్ బొకేను అందజేసి ఘనంగా స్వాగతం పలికారు. అదేవిధంగా ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమానికి విచ్చేసిన జిల్లా విద్యాధికారి సుధాకర్ కు మండల విద్యాధికారుల ద్వారా బొకేను అందజేసి పాఠశాల కరస్పాండెంట్ దండు భాస్కర్ యాదవ్ ఘనంగా స్వాగతం పలికారు.ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమానికి సాధన పాఠశాల ప్రాంగణాన్ని ఇవ్వడంతో జిల్లా కలెక్టర్ సిరి,జిల్లా విద్యాధికారి సుధాకర్, మండల విద్యాధికారిలు సాధన విద్యానికేతన్ పాఠశాల కరస్పాండెంట్ దండు భాస్కర్ యాదవ్ ను అభినందించారు.ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారులు ప్రవీణ,రమా వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# తుగ్గలిలో మార్కాపురం రైలు నిలుపుదల కొరకు చొరవ చూపండి


## జిల్లా కలెక్టర్కు వినతి పత్రాన్ని అందజేసిన నియోజకవర్గ బిజెపి నాయకులు తుగ్గలి నవీన్ రెడ్డి.



తుగ్గలి కందనవోలు న్యూస్: మండల కేంద్రమైన తుగ్గలి రైల్వే స్టేషన్ నందు నూతనంగా ప్రారంభించిన గుంతకల్ ? మార్కాపురం (57407) రైలును మరియు మార్కాపురం ? గుంతకల్ (57408) రైలును నిలపాలని పత్తికొండ నియోజకవర్గ బిజెపి నాయకులు తుగ్గలి నవీన్ రెడ్డి శుక్రవారం రోజున ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో కలెక్టర్ కు వినతి పత్రాన్ని అందజేశారు.చుట్టుపక్కల చాలా గ్రామాల నుండి ప్రజలు తుగ్గలి రైల్వే స్టేషన్కు వచ్చి ప్రయాణాలను కొనసాగిస్తారని,తుగ్గలి నందు నూతనంగా ప్రారంభించిన మార్కాపురం ట్రైన్లను నిలపడం ద్వారా ప్రజలకు ప్రయాణ సౌకర్యంతో పాటు రైల్వేకు మంచి ఆదాయం వస్తుందని ఆయన కలెక్టర్ కు వివరించారు.ఈ ట్రైన్ ను తుగ్గలి లో నిలపడం ద్వారా ఉద్యోగులకు,విద్యార్థులకు ఎంతో ఉపయోగకరమవుతుందని ఆయన కలెక్టర్కు వివరించారు. అదేవిధంగా మండల కేంద్రమైన తుగ్గలి నందు మంత్రాలయం?బెంగళూరు ప్రధాన రహదారిపై రైల్వే బ్రిడ్జిలో నీరు నిలవడం ద్వారా రాకపోకలకు వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆయన కలెక్టర్కు వివరించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ ఈ సమస్యను రైల్వే అధికారుల దృష్టికి తీసుకువెళ్లి సమస్య పరిష్కారం అయ్యే విధంగా చర్యలు చేపడతామని కలెక్టర్ తెలియజేసినట్లు బిజెపి నాయకులు తుగ్గలి నవీన్ రెడ్డి తెలియజేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు,ఆటో యూనియన్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు అందుబాటులో కే6 రకం వేరుశనగ... ఏవో సురేష్ బాబు

తుగ్గలి కందనవోలు న్యూస్: మండల పరిధిలోని అన్ని రైతు సేవ కేంద్రాల యందు సబ్సిడీతో కూడిన కే6 రకం వేరుశనగ అందుబాటులో ఉన్నాయని మండల వ్యవసాయ అధికారి సురేష్ బాబు తెలియజేశారు.శుక్రవారం రోజున ఆయన మాట్లాడుతూ వేరుశనగ సాగు చేయాలన్న రైతులు తమ పరిధిలోని గల రైతు సేవ కేంద్రాల యందు రిజిస్ట్రేషన్ చేసుకోవాలని ఆయన తెలియజేశారు.ఒక క్వింటం వేరుశనగ ధర 10,200 కాగా,40 శాతం సబ్సిడీ 4080 రూపాయలు పోగా రైతు వాటా క్వింటానికి 6120 రూపాయలు చెప్పున చెల్లించాలని ఆయన తెలియజేశారు. వేరుశనగ కావలసిన రైతులు పొలం పాస్ పుస్తకం,ఆధార్ కార్డు,ఆధార్ కార్డు లింక్ ఫోన్ నెంబర్ను తీసుకొని వచ్చి రిజిస్ట్రేషన్ చేసుకోవాలని ఆయన తెలియజేశారు.ఆంధ్రప్రదేశ్ కమ్యూనిటీ మేనేజ్డ్ నాచురల్ ఫామింగ్ ద్వారా మండల కేంద్రమైన తుగ్గలి నందు ప్రీ మాన్సూన్ డ్రై సోయింగ్ సీడ్ బాల్స్ ను తయారుచేసి వాటిని పొలం యందు వ్యవసాయ అధికారులు వెదజల్లారు. ఈ కార్యక్రమంలో డిహెచ్ఓ రాధాకృష్ణా రెడ్డి,ఆత్మ పిడి,ఏఈఓ లక్ష్మీనారాయణ, విఏఏ సూర్య తదితరులు పాల్గొన్నారు.





EDITOR , PUBLISHER, & OWNER : K.SRINIVASULU, PRINTED UTTEJITHA PRINTERS, 46 801/U2, BUDHAWARAPETA, KURNOOL- 518 002. A.P.
PUBLISHED FROM H.NO. 91/4-31-3-1B BALAJI NAGAR, KURNOOL. E-MAIL : VOICEKANDANAVOLU@GMAIL.COM, 518006, A.P. REG : APTEL/RNI/2019/77460